స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 259 * హైదరాబాదు 4—10—1963 శుక్రవారం * 4 పేజీలు 7 నయాపైసలు

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు రు. 24కోట్లఋణం

న్యూఢిల్లీ, అక్టో 3

బండేల్, కాసే, నిడ్‌సింగ్‌పూర్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకయి రు. 24 కోట్ల అమెరికన్ ఋణసహాయానికి యునైటెడ్ స్టేట్సు భారత ప్రభుత్వాలమధ్య ఒప్పందాలు కుదిరాయి.

ఈ మూడు థర్మల్ విద్యుచ్ఛక్తి కర్మాగారాల ఉత్పాదకశక్తి మరో 665 వేల కిలోవాట్లకు పెరుగుతుంది.

యునైటెడ్ స్టేట్సు భారత దేశానికి సరఫరా చేసిన వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం మీద వచ్చే ధనం నుండి ఈ రు. 24 కోట్ల ఋణం ఇవ్వబడుతున్నది.

వరంగల్‌కు టెలిప్రింటర్ సర్వీస్

వరంగల్, అక్టో 3

ఆంధ్రా సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ ఎం. సూరంగబాబు వరంగల్‌లో టెలిగ్రాఫ్ ఆఫీసుకు టెలిప్రింటర్ సర్వీస్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటికు వరంగల్‌కు సికింద్రాబాద్‌తో టెలిప్రింటర్ సంబంధం కల్పించబడినది. మున్ముందు వరంగల్‌కు విజయవాడతో టెలిప్రింటర్ సర్వీస్ ఏర్పాటుచేసే ప్రతిపాదన కలదు. రానున్న రెండు మూడేళ్లలో వరంగల్‌లో ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి ఏర్పాటు చేయబడు నుంది.

ఇక కాశ్మీర్‌కు గవర్నరు, ముఖ్యమంత్రి

మిగతా రాష్ట్రాలవలెనే పదవుల పేర్లలో మార్పు

జమ్మూ-కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్ ప్రకటన

శ్రీనగర్, అక్టో 3

ఇకనుండి జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర అధిపతిని సర్దార్ రీయాసత్‌కు మారుగా "గవర్నర్" అని అదేవిధంగా ప్రధానిని "ముఖ్యమంత్రి" అని వ్యవహరించడం జరుగుతుందని కాశ్మీర్ ప్రధాని బక్షీగులామ్ మహ్మద్ నేడు వెల్లడిచేశారు.

భారతదేశంలోని మిగతా రాష్ట్రాలకు వలె జమ్మూ-కాశ్మీరు రాష్ట్రములోని పై రెండు ఉన్నత పదవుల పేర్లు మార్పుచేయడమేకాక కాశ్మీరు జాతీయ మహాసభ మరియు భారత జాతీయ కాంగ్రెస్‌మధ్య భావసమైక్యత సాధించబడుతుంది.

కామరాజ్ పథకం ప్రకారం పదవి నుండి వైదొలుగుతున్న జమ్మూ-కాశ్మీరు ప్రధాని బక్షీ గులామ్‌మహ్మద్ పై నిర్ణయాల వెల్లడిచేశారు. మిగతా భారతదేశంతో కాశ్మీరును సన్నిహిత పరచడంలో పై నిర్ణయాలు ప్రధాన ఘట్టం కాగలవన్నారు బక్షీ గులామ్ మహ్మద్. జాతీయ మహాసభ అధ్యక్షునిగా తాము పై నిర్ణయాల ప్రకటించామని బక్షీ అన్నారు.

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలలో జమ్మూలో జరిగే కాశ్మీరు శాసనసభా సమావేశంలో పై పదవుల పేర్లు మారుస్తూ శాసనం చేయబడుతుంది.

కాశ్మీరులోగల ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఈ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తినిచ్చే భారతరాజ్యాంగపు 370 ప్రకరణం యథాప్రకారమే అమలులో ఉంటుందని ఈ సందర్భముగా బక్షీ గులామ్‌మహ్మద్ తెలిపారు

జనసంఘం లాంటి కొన్ని పార్టీలు జమ్మూ-కాశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేయాలని కోరుతుండటాన్ని ప్రస్తావించి ఒక్కొక్క అడుగు ముందుకువేయడంలో తమకు విశ్వాసం కలదని మిగతా దేశంతో కాశ్మీరు సంబంధాలు బలపడటానికి ఎట్టి చర్యలు అవసరమో తాము వానిని తీసుకుంటామని బక్షీ గులామ్ మహ్మద్ అన్నారు. తాము ప్రభుత్వం నుండి రిటైరై భారత ప్రజాసేవకు అంకితమవుతున్నామన్నారు.

అక్టోబరు 1న విజయవాడలో సమాచార కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవంచేశారు.

అన్నిరాయలసీమ జిల్లాలకు ఆర్. టి. సి. బస్సులు

హైదరాబాదు, అక్టోబర్ 3

ఎక్కువ సాధన సంపత్తి అదనముగా మోటార్ శకటాలు లేకుండా బస్సురవాణాను జాతీయకరణను ఇంకా విస్తరించడంవల్ల అధికఇబ్బందులు ఉత్పన్నమవుతాయని స్టేట్ రోడ్‌ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ ప్రభుత్వానికి తెల్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలలో ఇప్పటివరకు 19 జిల్లాలందు మాత్రమే బస్సురవాణారంగ ప్రభుత్వ జాతీయం చేసింది.

1963-64లో ఇప్పుడున్న బస్సులలో పాతవానిని కొన్నింటిని తీసివేసి 125 కొత్తబస్సుల సర్వీస్‌లోకి ప్రవేశపెట్టడమవుతుందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. పి. రామారావు నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ప్రస్తుత రూట్లపై పెరుగుతున్న ప్రయాణీకుల దృష్ట్యా మరో నూరు కొత్త బస్సులు కావాలి. కార్పొరేషన్ త్వరలో నాల్గు రూట్లపై తిరుపతినుండి మద్రాసుకు బస్సుల నడుపుతుంది. కర్నూల్ నుండి తిరుపతి అనంతపూర్ కడప చిత్తూరులకు వచ్చే జనవరి నుండి ఆర్. టి. సి. బస్సులు ప్రవేశపెట్టబడుతవి. ఈ విధంగా రాయలసీమలోని అన్నిజిల్లాలతో రాజధాని నగరానికి సంబంధం కల్పించబడుతుంది. దూరస్థలాలకు వెళ్ళే రాత్రి సర్వీస్‌లకయి మరో ముప్పది డీలక్స్ బస్‌ల కార్పొరేషన్ కొనవలసి యించినది. వచ్చే సంవత్సరం ఒక ఎయిర్ కండిషన్డ్ బస్‌కొని ముఖ్య రూట్లపై ప్రయోగ పూర్వకంగా ప్రవేశపెట్టబడుతుంది. ఈ ప్రయోగం విజయవంతమయిన ఎక్కువ ఎయిర్ కండిషన్డ్ బస్సులు ప్రవేశపెట్టబడుతవి.

అభ్యంతరకర వార్తల ప్రచురణ

కొన్ని పత్రికలకు ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోం 3

అభ్యంతరకరమైన వార్తల ప్రచురించినందుకు కొన్ని వార్తా పత్రికలకు కేంద్ర హోం మంత్రాంగం భారత రక్షణ నిబంధనల అనుసరించి వానిపై చర్య తీసుకొనబడుతుందని హెచ్చరిక చేసింది.

ఇట్టి తాకీదు ఇవ్వబడిన వార్తా పత్రికలలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ బ్లిట్జు ప్రజాస్ పీర్ అర్జున్ పత్రికలు కలవు.

ఇండియా-చైనా వివాదం

భారత ప్రభుత్వ విధాన పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టో 3

ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో రాజ్యాలు మరికొంత కృషిచేయాలన్న ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసరు చకటనను ఢిల్లీలోని అధికార వర్గాలు అహ్వానించాయి. ఈ వివాద పరిష్కారానికై ఎట్టిమినహాయింపులు లేకుండా చైనా కొలంబో రాజ్యాలు ఈవరకు చేసిన ప్రతిపాదనల ఆమోదించాలని ఈ వర్గాలు సూచించాయి.

పంజాబ్ మంత్రులపోర్టు ఫోలియోల్లో మార్పులు

చండీఘర్, అక్టో 3

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దారు ప్రతాప్ సింగ్ కైరాన్ తన మంత్రిమండలి సభ్యుల పోర్టుఫోలియోల పునర్విభజించారు.

కైరాన్ గురుబంత్‌సింగ్‌నుండి వ్యవసాయ శాఖను, సర్దారు దర్బారుసింగ్ నుండి సమాజాభివృద్ధి పంచాయతీరాజ్ కొండప్రాంతాల అభివృద్ధి శాఖలను తీసుకొన్నారు. తమకుగల 16 ప్రభుత్వ శాఖలలో సాధారణ విద్యను హోంమంత్రి మోహన్‌లాల్‌కు వైద్య, విద్యను డాక్టరు గోపీచంద్ భార్గవాకు రాజకీయ బాధితులశాఖను ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి రణబీర్ సింగ్‌కు స్థానిక స్వపరిపాలనా శాఖను గురుబంత్‌సింగ్‌కు ఇచ్చారు.

ప్రావిడెంట్ ఫండ్ వాటా హెచ్చింపు

వార్తాపత్రికలతో సహా మరికొన్ని పరిశ్రమలకు

న్యూఢిల్లీ, అక్టో 3

ఏబది లేక అంతకన్నా ఎక్కువ మంది పనిచేయు ఈ రిగువ పరిశ్రమలకు 1963 అక్టోబరు 31 వ తేదీనుండి పనివారలు యజమానులు దెల్లించవలసిన ప్రావిడెంట్ ఫండ్ వాటాఆరుశాతం నుండి 8 శాతానికి పెంచబడింది.

ఈ పరిశ్రమలు, వార్తాపత్రికలు, పెట్రోలియమ్, అగ్గిపెట్టెల కార్ఖానాలు, ఎలక్ట్రిసిటీ, తేయాకు, ముద్రణా పరిశ్రమ, పెంపు మరియు వైన్ కెమికల్స్, ఎరువుల కర్మాగారాలతో సహా. ప్రావిడెంట్ ఫండ్ వాటా హెచ్చింపువల్ల దాదాపు 16 లక్షల చందా వార్లకు లాభంచేకూరుతుంది.

రాజా రామ్‌మోహన్ రాయ్‌కి బ్రిటన్‌లోని భారతీయుల జోహార్లు

లండన్, అక్టో 3

బ్రహ్మ సమాజ్ వ్యవస్థాపకుడు రాజా రామ్ మోహన్ రాయ్‌కి జోహార్లర్పించేందుకు లండన్, పశ్చిమ ఇంగ్లండ్‌లలోని భారతీయులు సెప్టెంబరు 27న బ్రిస్టల్‌లోని ఆర్నోస్, వేల్ సీమ్‌కి వెళ్ళినారు. 130 సంవత్సరాల కిందట రాజా రామ్‌మోహన్ రాయ్‌ని అక్కడనే సమాధి చేసినారు.

ఈ సంవత్సరం యాత్రకు ఇండియా డిప్యూటి హైకమిషనర్ శ్రీ కేవల్ సింగ్ నాయకత్వము వహించినారు. అటు తరువాత వారు ఏర్పాటు చేసిన విందుకు బ్రిస్టల్ లార్డు మేయర్ శ్రీమతి ఫ్లోరెన్స్ సేన్ ప్రభృతులు వచ్చినారు. బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులుగా బ్రిటన్‌లో పర్యటించుచున్న కొంత మంది పార్లమెంటేరియులు కూడా వచ్చినారు విందుకు.

లండన్ బ్రహ్మ సమాజ్ సభ్యులు 50 మందితో కలిసి సుమారు 250 మంది పాల్గొన్నారు.

కార్యక్రమములో ఇంగ్లీషు సంస్కృతి మేరీ కార్పెంటర్‌తో కలిసి రామ మోహన్ రాయ్ తయారుచేసిన కొన్ని పత్రములను రెడ్‌లాండ్లలో మాదివారు యాత్రికులు. తరువాత బ్రిస్టల్ ఆర్టు గ్యాలరీలో రాజారామ్‌మోహన్ రాయ్ నిలువెత్తు బొమ్మను మావినారు.

నేపా పరాజయాలు:

నావంటి సభ్యులచే సమగ్ర విచారణజరగాలి: లోహియా

దేశంలో 27 కోట్ల మంది రోజూ మూడణాల ఆర్జనపైనే జీవిస్తున్నారని పునరుద్ఘాటన

హైదరాబాద్, అక్టో 3

నేఫాలో భారత సైనికుల పరాజయాలకు గల కారణమేమిటో లోకసభ సభ్యులతో కూడుకున్న ఒక సంఘముచే విచారణ జరిపించాలని సోషలిస్టు పార్టీ నాయకుడు డా॥ రామ్ మనోహర్ లోహియా కోరారు.

గత రాత్రి సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో డా॥ లోహియా ప్రసంగిస్తూ, ఈ పరాజయాలకు సంబంధించిన కాలానికే పరిమితం కాకుండా 1946-47వ సంవత్సరం నుండి విచారణ ప్రారంభం కావాలని అన్నారు.

ఈ పరాజయాలకు కారణాలేమిటో తెలుసుకోడానికి ఇంతవరకు పక్రమమైన విచారణ జరగలేదనీ, జరిగిన విచారణకు సంబంధించిన నివేదిక కూడా సంపూర్ణంగా ప్రకటితం కాలేదనీ శ్రీ లోహియా పేర్కొన్నారు.

ఎవరు విశ్వాసఘాతుకంగా వ్యవహరించారో తెలుసుకోడానికి సమగ్రమైన దర్యాప్తు అవసరం న్యాయ విచారణ ద్వారా ఈ ఉద్దేశం నెరవేరదు. (నావంటి సభ్యులతో కూడుకొన్న) లోకసభ కమిటీ ఈ విచారణజరపాలి" అని సోషలిస్టు నాయకుడు అన్నారు.

డాక్టరు లోహియాకు స్వాగతమివ్వడానికి సోషలిస్టు, జనసంఘము సభ్యులు తదితరులతో కూడుకొన్న పౌరుల సంఘం ఈ సమావేశం ఏర్పాటు చేసినది. లోకసభకు ఎన్నికయిన తర్వాత డాక్టరు లోహియా హైదరాబాద్‌కు రావడం ఇదే తొలిసారి. నగర జనసంఘ నాయకుడు డాక్టరు శర్మ ఈ సభకు అధ్యక్షత వహించారు.

నెహ్రూపై విమర్శ

"నెహ్రూను ఒకచక్రవర్తిగా అభివర్ణిస్తూ నెహ్రూ ప్రభుత్వం జాతీయతకేసిగ్గుచేటు" అని సోషలిస్టు నాయకుడు అన్నారు. కామరాజ పథకాన్ని ప్రస్తావిస్తూ ప్రజాసమ్మతముగులో అది నియంతృత్వ పాలనను ప్రతిపాదిస్తున్నదని అన్నారు ఈ పథకంనుండి మంచి ఏమీ చేయరాదన్నారు. ప్రజలకృషిని మళ్ళించడానికి ఈపథకం దోహదం చేస్తుంది అనిధముగా వారి కాలం ద్వారా ఉపయోగ మవుతుందని లోహియా విమర్శించారు.

కామ్‌రాజ్ పథకం అన్నాడీ, నాయకుల త్యాగనిరతి అన్నాడీ చేపలముబూటకమేనని ఒక్క ఎస్.కె. పాటిల్ మినహా, ఇతర లెఫ్టిస్టులకి సుస్థిరమైన కృషి అనుభవ అట్టేలేదనీ లోహియా అన్నారు.

నాయకత్వంపై పాటిల్ చేసిన బహిరంగవిమర్శ ఒక్కటే ఈ పథకంవల్ల చెప్పుకోదగ్గ ఫలితం చేకూరిందని లోహియా అన్నారు.

3 అణాల ఆర్జనపై 27 కోట్లమంది జీవనం

దేశంలోని దాదాపు 27 కోట్లమంది రోజూ మూడు అణాలు ఆర్జనపై జీవిస్తున్నారనీ, వీరిలో దాదాపు 10నుండి 15 కోట్ల మంది రోజూ రెండు అణాల సంపాదనపైనే జీవనం గడుపుతున్నారనీ డా॥ లోహియా పునరుద్ఘాటించారు.

గత రెండు సంవత్సరాలుగా దేశం ఆర్థికంగా ఎట్టి అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు.

ఈవిషయంకూడా ఒక్కప్రభుత్వానివేదికలో అంగీకరించబడిందనీ అయితే దాన్ని బయటికి పొక్కనీయకుండా అణచివేశారనీ ఆయన అన్నారు.

ఆర్థిక ప్రగతిలో అసమ ప్రజానీకానికి భాగం ఉంటేనే దేశం అభివృద్ధి చెందగలదనీ, అలా జరిగేపక్షంలో పదేసంవత్సరాల కాలంలో నే భారత జాతీయ సంపద రెండింతలు కాగలదనీ లోహియా చెప్పారు.

ప్రతిరోజూ ధనికులు పన్నులు చెల్లించాల్సిందే

కర్నూలు, అక్టో 3

"నాతో ఒక వ్యాపారస్థుడు సోమవారం నుండి శనివారము వరకు ప్రభుత్వానికి పన్నులు కట్టుచున్నాము. ఎలాగో ఆదివారంనాడు వదలినారు." అని ప్రస్తావించగా నేను ఈ విధంగా తెల్పానని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య జిల్లా స్వర్ణకారుల మహాసభలో ఉదాహరించారు.

"ఆదివారంనాడు కూడా సినిమాకు వెళ్ళితే వినోదపుపన్ను చెల్లించాలి అది మరచిపోయారేమో. కాబట్టి వారం రోజులు ధనికులు పన్నులు చెల్లించాల్సినదే".

(స్వ. వి)

నాచవరంలో శ్రీమద్భాగవత జ్ఞాన యజ్ఞము

గన్నవెల్లి, అక్టో 3

తాలూకా గన్నవెల్‌లోని దేవల్ నాచవరంలో శ్రీ మద్భాగవతజ్ఞాన యజ్ఞము ఆదివారము తి.29-9-1963 నుండి సోమవారం 14-10-1963 వరకు శ్రీ లక్ష్మీనృసింహస్వామిసన్నిధిలో జరుపబడును.

ప్రతినిత్యము ఉదయము 5 గంటల నుండి 9 గంటలవరకు సాయంత్రము 7 నుండి 9వరకు అభిషేకపూజ పారాయణములు జరుగును.

సహృదయులగు భగవద్భక్తులు సకాలమునకు విచ్చేసి తీర్థప్రసాదముల స్వీకరించగలరని విజ్ఞప్తి.

హైదరాబాదునుండి నిజామాబాద్ రోడ్డుపైన తూప్రాన్‌వద్ద దిగిన దేవల్ నాచవరము 5మైళ్ళుండును. హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధిపేట, గౌరారంవద్ద బస్సుదిగిన 10మైళ్లుండును.

నాల్గు ఐదవప్రణాళికలలక్ష్యాలు

ప్రతి కుటుంబానికి రు. 100 నెలసరి ఆదాయం

పనిచేయ దలచిన ప్రతి ఒక్కరికి ఉద్యోగకల్పన

బొంబాయి, అక్టోబరు 3

రానున్న రెండు పంచవర్ష ప్రణాళికలందు ప్రతి ఐదుగురు సభ్యుల కుటుంబానికి నెలసరి రు. 100 కనీస ఆదాయాన్ని చూపడం పనిచేయదలచే ప్రతి ఒక్కరికి పనిని చూపడం "లక్ష్యముగా" స్వీకరించబడుతుంది.

ఉత్తర బొంబాయిలోని పోరారు కళాశాల ప్లానింగు ఫోరమ్ సమావేశంలో మాట్లాడుతూ ప్లానింగు కమిషన్ సభ్యులు శ్రీమన్ నారాయణ్ పై అంశాన్ని తెలిపారు.

నాల్గవ ఐదవ ప్రణాళికల లక్ష్యాల్ని వివరిస్తూ ప్రణాళికా రచయితలు దేశ ప్రజలకు కనీసజీవనస్థాయినిసాధించడం తమ లక్ష్యంగా పెట్టుకుంటున్నారని 1975-76 సంవత్సరాంతానికి కుటుంబానికి నెలకు రు. 100 కనీస ఆదాయాన్ని చూపడం గూడా క్లిష్టమైన లక్ష్యమేనని శ్రీమన్ నారాయణ్ అభిప్రాయ పడినారు.

నాల్గవ ప్రణాళికలో గూడా ప్రతి ఒక్కరికి కనీస జీవన స్థాయిని కల్పించడానికి కృషి జరుగుతుందన్నారు వీరు, నాల్గవ ప్రణాళికలో వ్యవసాయానికి పరిశ్రమలకు దేశరక్షణకు తర్జీ ఇవ్వబడుతుందని సహకార వ్యవసాయ పారిశ్రామిక వ్యవస్థా నిర్మాణానికి కృషి జరుగుతుందని శ్రీమన్ నారాయణ అన్నారు. గ్రామాలలో పరిశ్రమల స్థాపించడం వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం పూర్తి ఉత్పత్తిని అందరికి ఉద్యోగాన్ని కల్పించడానికి ప్రణాళిక బద్ధమైన ప్రయత్నం కొనసాగగలదు. పరిశ్రమలకై విద్యుచ్ఛక్తి మేలిరకం యంత్రాలు కావాలి.

మూడవ ప్రణాళికాంతానికి 50 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పింపబడుతుంది. నాల్గవప్రణాళికాంతానికి మరో లక్ష గ్రామాలకు విద్యుత్తిని అందించడమవుతుంది. వ్యవసాయోత్పత్తిని పెంచడానికి ఎరువుల ఉత్పత్తికి ప్రధాన్య మివ్వబడుతుంది.

"గోవాను పొరుగురాష్ట్రాలతో విలీనంచేసే ప్రసక్తిలేదు"

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలప్రణాళిక వెల్లడి

పాంబిమ్, అక్టో 3

గోవాను పొరుగు రాష్ట్రాలతో విలీనంచేసే ప్రసక్తి ప్రస్తుతం తీసుకరావడానికి ఉద్దేశించడం లేదని నేడిక్కడ అధికారికంగా ప్రకటితమైన గోవా, డామన్, డయ్యూ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక పేర్కొంటున్నది.

భారత యూనియన్‌లో గోవాను సంలీనం చేసిన కారణంగా కలుగుతున్న మార్పులను సరిదిద్దుకోవలసి ఉండటంవల్ల, ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవలసి ఉన్నందునూ ఆ సమస్య ప్రస్తుతానికి ప్రస్తుతం రాదనీ ఆ ప్రణాళిక తెలుపుతున్నది.

అయితే ఈ సంలీనం చేయాలన్న సమస్య ప్రస్తుతానికి వచ్చినదనీ, అయితే పొరుగునగల మహారాష్ట్రా పాంతంలో విలీనం కావాలా లేదా అన్న విషయమై గోవా భవిష్యత్తును ప్రజల అభీష్ట ప్రకారం నిర్ణయింపబడుతుందని భారత ప్రభుత్వం స్పష్టం చేసిందనీ ఈ ప్రణాళిక పేర్కొన్నది.

ఈ ప్రాంతం ఆర్థికాభివృద్ధియే ముఖ్యమైన సమస్యగా కాంగ్రెసు అభిప్రాయ పడుచున్నదని ఈ ప్రణాళిక పేర్కొన్నది.

"ప్రస్తుతం వర్షపాటి అసమానతలు వైతికంగా తప్పిదం అన్ని రంగాలలోనూ అభివృద్ధి విరోధకం. అందువల్ల "సామ్యవాద ఆర్థిక వ్యవస్థ స్థాపనద్వారా సామాజిక మార్పు తీసుకరావడానికి మేము ప్రయత్నిస్తున్నాము దీనివల్ల ప్రతిపౌరునికి హోదా ఆర్థిక భద్రత, సమానావకాశం కలిగించబడుతుంది" అనిపేర్కొన్నది.

అన్ని స్థాయిలలోనూ ఉచితంగా విద్యగరపడానికి పార్టీ ఉద్దేశిస్తున్నదనీ ఈ లక్ష్యాన్ని సాధించేందుకు తొలి చర్యగా ప్రాథమిక విద్య నిర్బంధంగా, ఉచితంగా గరపబడుతుందని ఈ ప్రణాళిక తెలుపుతున్నది.

సూరత్ జిల్లాలో ఆదివాసి రైతుల సత్యాగ్రహం

సూరత్, అక్టోబరు 3

సూరత్ జిల్లాలో భూములులేని వారికి పట్టిక బయళ్ళు అలాట్ చేయాలని గత నెల 10వ తేదీన పి. ఎస్. పి. ప్రారంభించిన అన్నదేవ సత్యాగ్రహ ఉద్యమంలో భాగంగా నిన్న వెయ్యి మంది మహిళలసు కలుపుకొని మొత్తం 35 వందలమంది ఆదివాసి రైతులు సత్యాగ్రహం జరిపారు. వీరిలో 34 వందలమందిని పోలీసులు అరెస్టు చేసి ఆ తర్వాతవదలివేశారు. సూరత్ జిల్లాలోని పార్టి ధర్మపూరు తాలూకాలలో ఈ అరెస్టులు జరిగాయి.

రాష్ట్రపతి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, అక్టో 3

రాష్ట్రపతి రాధాకృష్ణన్ బొంబాయి నుండి న్యూఢిల్లీ చేరుకున్నారు. గత పదిరోజులపాటు జరిపిన పర్యటనలో ఆయన కలకత్తా, మద్రాసు, మధురై రామేశ్వరం, తిరువేంద్రం, బొంబాయిలో పర్యటించారు.

నాల్గు రాష్ట్రాల్లో నూతన మంత్రి వర్గాల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, అక్టో 3

నిన్న బిహార్, మద్రాస్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో నూతన మంత్రివర్గాలు ప్రమాణ స్వీకారం చేశాయి.

మధ్యప్రదేశ్‌లో మొన్ననే నూతన మంత్రివర్గం ఏర్పడింది. ఇంకా కాశ్మీరులో మాత్రం నూతన నాయకుని ఎన్నిక జరుగుతూ 5వ తేదీన జరుగుతుందని తెలుస్తున్నది.

దేశంలోకెల్ల అత్యధిక జనాభాగల ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీ కాక 5 గురు మాత్రమే క్యాబినెట్ మంత్రులున్నారు. ఇంకా ఈ జాబితా పూర్తి కాలేదు. చర్చల నిమిత్తం ఆమె మళ్ళీ నేడు ఢిల్లీ వెళ్లారు.

మద్రాసులో శ్రీ ఎం. భక్తవత్సలం ముఖ్యమంత్రిగా 8 మందిగల మంత్రి వర్గం ఏర్పాటైంది. నిన్న 7 గురు ప్రమాణ స్వీకారం చేశారు. 8 వ మంత్రి శ్రీ వెంకట్రామన్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నందున ఆయన తిరిగి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం చేస్తారు.

శ్రీ కృష్ణవల్లభ సాహాయ నాయకత్వాన నిన్న ప్రమాణం స్వీకరించిన బిహార్ మంత్రిమండలిలో 11 గురు క్యాబినెట్ మంత్రులు 9 మంది సహాయ మంత్రులు ఉన్నారు, ఒరిస్సాలో నూడా శ్రీ బీరేన్ మిశ్రా నాయకత్వాన ఏర్పాటైన నూతన మంత్రిమండలిలో 9 గురు మంత్రులు, 5 గురు సహాయ మంత్రులూ ఉన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా ఈ మంత్రివర్గాలు నిన్ననే ప్రమాణ స్వీకారం చేశాయి.

బొంబాయికి లీ రాక

బొంబాయి, అక్టో 3

లావోస్‌లోని తటస్థ దళాల ప్రధానాధికారి జనరల్ కాంగ్ లీ నేడు పూనానుండి ప్రత్యేక విమానంలో బొంబాయికి చేరుకున్నారు. ఇండియాలో ఈయన ఐదురోజుల పాటు పర్యటిస్తున్నారు. రేపే హాంగ్ కాంగ్‌కు బయలుదేరి వెళ్తారు.

నిజామాబాదు ఫారెస్టు డివిజన్‌లో కలప చోరీ

(గోలకొండపత్రిక నిలేఖరి)

నిజామాబాద్, అక్టో 3

నిజామాబాద్ ఫారెస్టు డివిజన్‌లో కలప అమితముగా దొంగిలించబడినదనీ ప్రభుత్వమునకు కొన్ని విజ్ఞప్తులు పెట్టినారని తెలిసినది. ఇట్టి విషయమునుపరిశీలించుటకు ప్లయింగ్ స్కాట్ పార్టీలను పంపి తనిఖీ చేయగా దాదాపు ఒకలక్ష రూపాయల కలప దొంగిలించబడినదని వినవస్తున్నది. పరిశీలన కొనసాగుతూనే ఉన్నదట. యిదిగాక దాదాపు ఇంకా లక్షరూపాయల కలప దొంగిలించబడినట్లు తెలియవస్తున్నది. ప్రభుత్వ అధికారులు ఇంత మొత్తం కలప దొంగతనము జరుగుటకుగా ఏమి చేసినదీ ప్రజలు చెప్పుకొనుచున్నారు. ఇట్టి విషయము పరిశుద్ధత్వము సమగ్రంగా ఆలోచించి తగుచర్య తీసుకొనవలయునని ప్రజలు కోరుతున్నారు.

వాషింగ్టన్, అక్టో 3

హోండురాస్‌లో సైనిక తిరుగుబాటు జరుగుతున్నది. సైనికపాలన ప్రధానాధికారి ప్రభుత్వ కార్యాలయాల అన్నింటిని స్వాధీనము చేసుకొనమని ఉత్తర్వుచేశారు. అధ్యక్షుని భవనాన్ని సైన్యం చుట్టుముట్టింది.

విజయవాడ లోని ఒక పెద్ద
6-10-63 ఆదివారం
మ॥ 10-0 గం॥

వేలం అమ్మం

ఇడ్చర్ల ఆయిల్ మిల్స్ షెడ్ విస్పబడిన వస్తువులు, సుల్తాన్ బజార్ లోని పాత భవనపు రంగూన్ చెక్ షెడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, వదలాది కరుగే షెడ్ ఇనుప షీట్లు 32'×15"×7" సైజులలో పెద్ద ఐరన్ కమ్ములు 5, గర్డర్లు మరియు నిర్మాణపు వస్తువులు, ఫర్నీచర్, క్రాకరీ డ్యూరీలు, సైకిళ్ళు మంచి స్థితిలో నడుచుచున్న 1934 మోడల్ షెవర్ లెట్ కారు మరియు ఉపయోగకరమైన వస్తువులు గలవు. 1963 అక్టోబర్ 5 వ తేది శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 44111.

6 వ సంయుక్త వారం

ఇంపైన పాటలు: అద్భుత ప్రణయ సన్నివేశాలు విరోధానికి తప్పక చూడండి.

రావల్ ఫిలిమ్స్:

దిల్ హితో హై

★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, సలితా ఛటర్జీ, లీలా చిట్నీస్, జాబులు, పద్మినీ ప్రియదర్శిని, ఆగ.

దర్శకత్వం:
పి. ఎల్. సంతోషి, సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

జమ్‌ఖుద్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
తదుపరి మార్పు:
పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్
-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

8వ సంయుక్త వారం!
ఉత్తమ హాస్య రస చిత్రం
సుభాష్ దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

తా: షమ్మీకపూర్, సైరాబాను, లలితాపావర్, మోహన్ ఛోటి, టున్ టున్, ప్రాణ్.
దర్శకత్వం: మన్ మోహన్ దేశాయ్
సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

అశోక్ - హైదరాబాద్
శాయ్ టాకీస్ - బోలారం
ఆటలు: 3-15, 6-30, 9-30
మరియు రీగల్ - బోరంగాబాద్
—రమేశ్ ఫిలిమ్స్ విడుదల

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ బ॥ పాడ్యమి ఉ 8-45 విదియ రా 3-11 రేవతి ఉ 8-44 అశ్విని తె 5-58 రా వ 2-25 మె: 3-50 వరకు (శాలివాహన శకము: 12-7-1885) 4-10-1963 శుక్రవారము

"నురువున నొనరించిన పంజరంబు లోనున్న పులు (గుచాడ్పునమేనం బురుషవర జీవముండు ట పరికింపక యే మఱంగఁ బాడియె నీకున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

4 అక్టోబరు 1963
శుక్ర వారము

పాకిస్తాన్ విమర్శలకు జవాబు

—(o)—

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ ఫికార్ అలీ భుట్టో భారత దేశానికి వ్యతిరేకముగా చేసిన ప్రసంగమును అబద్ధాలపుట్ట అని అన్న చోయెంత మాత్రమును అతిశయోక్తి కాజాలదు. భారత దేశానికి వ్యతిరేకముగా అబద్ధాలను, అసంగత విషయాలను పాడినదే పాటగా వల్లించడము తప్ప పాకిస్తాన్ పాలకులకు మరొకపని లేనట్లున్నది ఏవేదిక మీద అవకాశము దొరికితే ఆ వేదిక మీద సమయము, సందర్భము అన్నది లేకుండా మన దేశము మీద దుమ్మెత్తి పోయడము పాకిస్తాన్ సైనిక నియంతలకు పరిపాటి అయిపోయినది తమ వాదనలకు, ఆరోపణలకు కాలదోషము పట్టినదన్న సత్యమును పాకిస్తాన్ పాలకులు గమనించడము లేదు. ఆధార రహితమయిన ఆరోపణల ద్వారా అర్థరహితమైన, అసమంజసమయిన వాదనల ద్వారా పాకిస్తాన్ మనదేశము పట్ల ప్రపంచములో వ్యతిరేకతను సృష్టించ దలచుకొన్నది. కేవలము యిట్టి దురుద్దేశముతోనే పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ ఫికారు అలీ భుట్టో రెండు రోజుల క్రిందట ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభలో నోటికివచ్చినట్లు మాట్లాడినాడు; ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభలో పాకిస్తాన్ ప్రతినిధిగా జుల్ ఫికారు అలీ భుట్టో చేసిన ప్రసంగము విషపూరితమైనది; విద్వేషముతో నిండినట్టిది.

విద్వేషపూరితమైన పాకిస్తాన్ ప్రతినిధి ప్రసంగానికి భారత ప్రతినిధి వర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత్ సమర్థవంతమైన గట్టి సమాధానమును యిచ్చినారని చెప్పవలెను. భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత్ సమాధానము ఫలితముగా పాకిస్తాన్ ప్రతినిధి అల్లిన కట్టుకథ పట్టుమని పది నిమిషాలయినా నిలువలేక పోయినది. భారత దేశానికి కమ్యూనిస్టు చైనాతో శాంతియుతముగా పరిష్కారము సాధించుకొనవలెనన్న ఉద్దేశ్యము లేదట! యిది పాకిస్తాన్ ప్రతినిధి అధిక ప్రసంగములోని ఒక మచ్చుతునక. అవును; యిటీవల రహస్యముగా ఒడంబడికలు కుదుర్చుకొని కమ్యూనిస్టుచైనాకు నమ్మిన బంటుగా తయారైన పాకిస్తాన్ దేశపు ప్రతినిధి యింతకంటె యింకేమి మాట్లాడగలడు! భారత దేశానికి వ్యతిరేకముగా పాకిస్తాన్ కమ్యూనిస్టుచైనాల మధ్య జరుగుచున్న అపవిత్ర "ప్రణయాన్ని" భారత ప్రతినిధి వర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత్ చాకచక్యముగా బట్టబయలు చేసినారు. భారతదేశము సైనికముగా పటిష్టము కాకూడదని, దురాక్రమణలను తట్టుకొనలేని పరిస్థితిలో ఉండవలెనని పాకిస్తాన్ చైనాల ఉద్దేశ్యమని శ్రీమతి విజయలక్ష్మి స్పష్టీకరించినారు

మొగడిని కొట్టి మొరోయన్నట్లు మన దేశము నుండి ముస్లిములను తరిమివేయుచున్నామని పాకిస్తాన్ ప్రతినిధి ఐక్యరాజ్య సమితిలో మొత్తుకొన్నాడు; కాని నిజానికి తూర్పుపాకిస్తాన్ నుండి హిందువులను పాకిస్తాన్ పాలకులే తరిమివేయుచున్నారు. మనదేశములో అల్ప సంఖ్యాకులకు-ప్రత్యేకించి ముస్లిములకున్న రక్షణలు పాకిస్తాన్ లో హిందువులకు లేవు. కాశ్మీరు సమస్య "స్వయం నిర్ణయాధికారము" ద్వారా పరిష్కారము కాకపోయినచో కొంపమునుగ గలదని పాకిస్తాన్ ప్రతినిధి జుల్ ఫికారు అలీ భుట్టో మరొకమారు గగ్గోలుచేసినాడు. శ్రీమతి విజయలక్ష్మి తమ జవాబులో విశదీకరించినట్లు కాశ్మీరు ప్రజల స్వయం నిర్ణయాధికారమును గురించి మాట్లాడే హక్కు పాకిస్తాన్ పాలకులకు లేదు. వాస్తవానికి కాశ్మీరు ప్రజలకు ఇంతవరకు మూడుసార్లు స్వేచ్ఛాయుత వాతావరణములో స్వయం నిర్ణయాధికారము లభ్యమైనది. కాని పాకిస్తాన్ ప్రజలకు మాత్రము యింతవరకు ఒక్కసారైనా గొంతు విప్పితమ అభిప్రాయాన్ని వెల్లడించే అవకాశము లభ్యము కాలేదు; సైనికనియంతల "మార్షల్ లా" పాలనలో పాకిస్తాన్ ప్రజల గొంతులు నులిమివేయబడుతున్నవి. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గురించి పెద్ద పెద్ద మాటలను చెప్పేవారు మొట్టమొదట పాకిస్తాన్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారమును కల్పించవలసి యుండును.

గోవాలో డిసెంబరు 19న ప్రజాప్రభుత్వం ఏర్పాటు

మొదటివారంలో ఎన్నికలకు కాంగ్రెసు ప్రణాళిక తయ్యారు

పాంజిం, అక్టోబరు 3

గోవా, దయ్యూ, డామన్‌లలో డిసెంబరు మొదటి వారములో జరుగనున్న జనరల్ ఎన్నికల సందర్భంగా గోవా భవిష్యత్ వ్యవస్థను గురించి ఎన్నికల హామీలు ఇచ్చే పరిస్థితి ఉండరాదని ఎ. ఐ. సి. సి. నిర్ణయించి ది.

ఎన్నికల అనంతరము గోవాలో డిసెంబరు 19న నూతన ప్రజాప్రభుత్వం ఏర్పాటవుతుంది. గోవా విముక్తి ఉద్యమపు ద్వితీయ వార్షికోత్సవం ఆనాడే.

కేంద్ర పార్లమెంటరీ కార్యదర్శి ఆమోదించిన మేరకు కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ఎ. ఐ. సి. సి. కి చేరింది.

.....

ఓరిస్సాకు తుఫానుతాకిడి

కనీసం 15 మంది మరణించారని శ్రీ బీరేన్ మిత్రా వెల్లడి

భువనేశ్వర్, అక్టోబరు 3

సెప్టెంబరు 27 వ తేదీనన భవించిన తుఫాను వల్ల కటక్, బాలాసోర్ జిల్లాలలో కనీసం 15 మంది అయినా చనిపోయినట్లు ముఖ్యమంత్రి శ్రీ బీరేన్ మిత్రా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ మిత్రా మూడు రోజుల పాటు ఈ తుఫాను బాధిత ప్రాంతాల్లో పర్యటించారు.

విజయవాడలో 37 లక్షలతో పాల ఫ్యాక్టరీకి శంకుస్థాపన

హైద్రాబాద్, విజయవాడ, గుంటూరు నగరాల సమగ్ర పాల సరఫరా పథకం భాగానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రశంస

విజయవాడ, అక్టోబరు 3

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న విజయవాడలో 37 లక్షల ఖర్చుతో ఏర్పాటు కానున్న పాడి ఉత్పత్తి ఫ్యాక్టరీకి శంకుస్థాపన కావించారు. త్వరలో ఈ ఫ్యాక్టరీ స్థాపన జరిగి పని ప్రారంభమై స్వల్పాదాయ వర్గాలవారికి ముఖ్యముగా పిల్లలకు లాభదాయకముగా ఉండాలని ఆయన పేర్కొంటూ ప్రభుత్వము అన్ని రకాల సౌకర్యాలనూ కల్పించడానికి సిద్ధముగా ఉన్నదనీ సత్వర ఫలితాల్ని సాధించడము అధికారుల విధ్యుక్త ధర్మమనీ హెచ్చరించారు.

విజయవాడలో పాల ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. యునిసెఫ్ సంస్థ సహాయంతో యంత్రాలతో ఈ కర్మాగారము పనిచేస్తుంది. ఆ యంత్రాల విలువ 16లక్షల డాలర్లు ఉంటుంది.

నిన్న గాంధీజయంతి కాబట్టి అసందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ జాతిపిత చూపి పోయిన మార్గములో నడిచి దేశాభ్యున్నతి సాధించడానికి సర్వతోముఖ వైభవాన్ని సాధించడానికి ప్రజలు నిస్వార్థముగా పురంకితం కావాలని ఉద్బోధించారు.

హైద్రాబాదు-విజయవాడ సమగ్ర పాల పథకములో విజయవాడ పాల ఫ్యాక్టరీ ఒక భాగము. సమగ్ర పథకానికి 1.61 కోట్ల వ్యయం అంచనా వేయబడింది. ఈ సమగ్ర పథకం రెండు దశలలో పూర్తి కావాలి. తొలి దశ ముగియగానే విజయవాడలో 8కోట్ల 65 లక్షల లిటర్లపాలు, హైద్రాబాదులో కోటి 82 లక్షల లిటర్లపాలు పంపిణీకి లభిస్తాయి. రెండు దశలూ పూర్తయిన తర్వాతనైతే మొత్తము మీద ఏడాదికి 14 కోట్ల 78 లక్షల లిటర్లపాలు లభిస్తాయి. ఈపాలు. హైదరాబాదు, విజయవాడ, గుంటూర్లలోని దాదాపు 14 లక్షల మంది ప్రజలకు సరఫరా అవుతాయి.

ఈ పథకముద్వారా పాలు శుద్ధి పరచి నిలువచేయబడమే కాకుండా, పాలపొడి మున్నగునవికూడా తయారు చేయబడుతాయి. ఈ పాల ఫ్యాక్టరీ పథకమువల్ల 1800 మందికి ఉపాధి లభిస్తుంది కూడా.

విజయవాడ పాల ఫ్యాక్టరీ పథకపు తొలిదశ 1935కు పూర్తి అవుతుంది. అప్పటికి విజయవాడలో రోజుకు లక్ష 25 వేల లిటర్ల పాలు ఉత్పత్తి అవుతాయి. వీటిలో 75వేల లిటర్లపాలు హైద్రాబాదుకు పంపుతారు. మిగిలిన పాలు విజయవాడ, గుంటూరు పట్టణాల్లోని ప్రజలకు పంపిణీ చేస్తారు.

కృష్ణాజిల్లాలోని హనుమాన్ జంక్షన్, పామర్రు, గుడ్లవల్లేరు. పీరంకిలాకుల్లో పాల శీతలీకరణ కేంద్రాల ఏర్పాటు 1964 జులైనాటికి సిద్ధమవుతుంది. అప్పుడు ఈ శీతల కేంద్రాల నుండి లభించే చల్లనిపాలు విజయవాడ పౌరులకు అమ్మకమవుతాయి.

పాల ఫ్యాక్టరీ పాలకళాశాఖ కార్యాలయ భవనాలకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ అడ్డూరి బలరామిరెడ్డి శంకుస్థాపనచేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మంచి జాతి పశువులున్నాయనీ తగు ఆసక్తి కల్పించి గ్రామస్థులకు ప్రోత్సాహం ఇస్తే వారే విజయవాడ పాల ఫ్యాక్టరీకి అవసరమైన పాలను పప్పయి చేయగలుగుతారనీ ఆయన పేర్కొన్నారు.

పశువులకు అవసర పోషక పదార్థాలన్నీ సరిగా ఉండేట్లు పోషక పశుగ్రాసము అందజేయడానికిగాను త్వరలో ఒక కర్మాగారం విజయవాడలో ఏర్పాటు చేయబడగలదని కూడా వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు. ఈ పశుగ్రాసాన్ని సమపాళ్లలో కలిపి గంటలో 10టన్నుల పశు పోషకాహారం ఉత్పత్తి చేయగల యంత్రాన్ని స్థాపించే దుకుఆలోచించబడుతున్నట్లాయన వెల్లడించారు.

రాష్ట్రప్రభుత్వం కనుక భవనాలకు ఇతర సౌకర్యాలకుగాను 8 లక్షల వరకూ ఖర్చుపెట్టి ఏర్పాటుచేసేట్లయితే 12 లక్షల విలువచేసే పోషకాహార వస్తువులను సప్లయి చేయడానికి ఆక్సుఫర్డు యూనియన్ వాగ్దానము చేసినట్లు కూడా శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు. హైద్రాబాద్, విజయవాడ నగరాల్లో ఉన్న పశువులను క్రమగా పట్టణం శివార్ల అవతలవేరే కాలనీలు ఏర్పాటు చేసి అక్కడగాని లేదా గ్రామాల్లోగాని ఉంచాలని ఆయన ప్రతిపాదించారు. కృష్ణాజిల్లా గన్నవరం వద్ద పంది మాంసాన్ని శుద్ధి చేసే కర్మాగారాన్ని కూడా నెలకొల్పడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు శ్రీ బలరాము రెడ్డి వెల్లడించారు.

సమావేశానికి రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఎక్సయిజుశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రత్యేక సందేశను ఆవిష్కరించారు.

పత్రికల ప్రాధాన్యం

ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి విజయవాడలో జిల్లా సమాచార కేంద్రానికి మొన్న 1వ తేదీన ప్రారంభోత్సవము జరిపారు. ప్రభుత్వ కార్యకలాపాలను, విధానాలను ప్రజలకు సరిగా సక్రమముగా అవగాహన పరుస్తూ ప్రజల్ని విజ్ఞానవంతుల్ని చేయడములో పత్రికల బాధ్యతలు గురుతరమైనవని ఉద్ఘాటించారు.

రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ అధ్యర్యాన జిల్లా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయబడి నిర్వహించబడుతున్న విషయం పాఠకులెరిగినదే. ప్రభుత్వ సమాచారశాఖ కేవలం అంకెలువివరాలు అందచేయగలదు వాటిని నిష్పాక్షికంగా పరిశీలించి ప్రజలకు విప్పిచెప్పి ప్రజాభిప్రాయాన్ని సృష్టించడం పత్రికల కర్తవ్యమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ప్రభుత్వ సమాచారశాఖకు దాని పరిమితులు దానికున్నాయి. ఆ శాఖ పక్షాన ప్రచురించబడే "ఆంధ్రప్రదేశ్" పత్రిక దినపత్రికచేరే తావులన్నింటికీ చేరుకోదు. కాబట్టి దినపత్రిక చాలా శక్తిమంతమైన సమర్థవంతమైన ఉపకరణ అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రజలిప్పుడుప్పుడు అభివృద్ధి కార్యక్రమాలను తామే నిర్వహించుకుంటున్నారనీ వారు ప్రభుత్వసహాయంమీదఆధారపడడంలేదనీ శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించారు. అంగలూరులో లక్షరూపాయల ఖర్చుతో నిర్మాణమైన పాఠశాల భవనాన్ని చూశాననీ, ముదినేపల్లిలో బ్రాహ్మండమైన ఆసుపత్రి భవనాన్ని సందర్శించాననీ, పీరవల్లిలో పంచాయతి సమితి కార్యాలయం ఇతర భవనాలుకూడా చూశాననీ ఇవన్నీ ప్రజల నుండి విరాళాల సేకరణతో నిర్మాణమైనవేననీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

వార్తా పత్రికల్లో ఏది ప్రచురిస్తే అది వేదవాక్యమని నమ్మేరోజులు పోయాయనీ వార్తా పత్రికల ఇష్టానిష్టాలు ఎలాంటివో ప్రజలు గుర్తెరిగారనీ యజమానులు నిర్వహించే పత్రికలు మనకున్నాయనీ వాటికి ప్రాత్యాన్నాయమైనవి రష్యా, చైనాల్లోవలె ప్రభుత్వమే నిర్వహించే పత్రికలనీ అదువల్ల ఈరెండు తరహాల పత్రికలవల్ల కలిగే లోటుపాట్లను సవరించుకోడానికి సహకార పద్ధతిమీద నడిచే వార్తా పత్రికలే మంచివనీ శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. పార్టీల తరఫున అధికార పత్రికలు నిర్వహించినా ప్రజలకవి రుచించలేదన్న అభిప్రాయాన్ని ఆయన వెల్లడించారు.

ఈసమావేశానికి రాష్ట్ర సమాచార న్యాయశాఖల మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షతన హించారు. ఆయన ప్రసంగిస్తూ ఆస్ట్రేలియాలో వాడుక లేకుండా పడిఉన్న రేడియో సెట్లను విరాళముగా భారత దేశానికిఇవ్వడానికి ఆస్ట్రేలియాసూచించిందనీ త్వరలో ఆ సెట్లు అందగలవని ఆశిస్తున్నామనీ ప్రస్తావించారు. గ్రామాధికారుల వంశపారంపర్యపు హక్కు తొలగిపోవలసిన తరుణము ఏర్పడుతున్నట్లు కూడా ఆయన అంతకు పూర్వం సోమవారం నాడు గ్రామాధికారుల సభలో మాట్లాడుతూ అన్నారు.

.....

కొలంబో రాజ్యాలు ఇంకా కృషి చేయాలి

చైనా-భారత సరిహద్దు వివాదంపై నాసర్ ప్రకటన

కెయిరో, అక్టోబర్ 3

ఇండియా-చైనాలమధ్య సరిహద్దు తీవ్రతను పరిష్కరించడానికిగాను కొలంబో రాజ్యాలవారు ఇంకా కృషి చేయాలని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ఈనెల 1వ తేదీన విలేఖరుల గోష్ఠిలో ఒక ప్రకటన చేశారు.

ఈగోష్ఠికి 300మంది పాత్రికేయులు హాజరైనారు.

సెప్టెంబరు 8 నాటికి ఉభయదేశాల సేనలూ ఎక్కడ ఉన్నాయో అక్కడికి ఇండియా-చైనాల దళాలు వైదొలగాలని సూచనను ప్రెసిడెంట్ నాసర్ ప్రకటించారు.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే వారము దినాలలో కెయిరో రానున్నది. అప్పుడు ఆమె అంతర్యాన్ని గురించి ఈ వివాదము పరిష్కారానికి ఆమె ఉద్దేశాన్నిగురించి తాను చర్చిస్తానని కూడా ఆయన అన్నారు.

బ్రిటన్‌కు వస్త్రాల ఎగుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

బ్రిటన్‌కు భారతదేశం నుంచి దిగుమతి అయ్యే నూలువస్త్రములవాణ్ణి నిర్లక్షయిస్తే విషయమై భారత వస్త్రపరిశ్రమ ప్రతినిధులతో బ్రిటన్ నూలు మిల్లు ఒప్పందం కుదిరినదని నెహ్రూ బరు 30న మాంచెస్టర్‌లో ప్రకటన చేయడినది. తత్సంబంధమైన మంతనాలు సెప్టెంబరు 28న ముగిసినవి. భారతదేశమునుంచి కొన్ని రకముల వస్త్రాల దిగుమతి వివరాల సేకరణ గురించి కూడా ఒప్పందం కుదిరినది.

మరికొన్ని అంశములను గురించి ఈ ఉభయ ప్రతినిధి వర్గములకూ ఇంకా ఒప్పందం కుదరవలసిఉన్నది.

పంచాయత్‌రాజ్ పనితీరుపట్ల ప్రధాని నెహ్రూ సంతృప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 1

పంచాయత్‌రాజ్ కార్యక్రమము సక్రమ పద్ధతులపై అమలు జరుగుచున్నదని తనకు రూఢికలిగినదనీ దానితో సంబంధము కలిగిన ప్రజలు దాని అంతర్ ప్రాశస్త్యాన్ని అవగాహన చేసుకుంటే దానివిజయం చేకూరుతుందనీ ప్రధానమంత్రి నెహ్రూ పేర్కొన్నారు.

మన బలహీనత ముఖ్యముగా గ్రామీణప్రాంతాలు-కూకటి వేళ్ళతో పైకి పీయడమే ఈపంచాయత్ రాజ్య కార్యక్రమము ప్రయత్నమని శ్రీ నెహ్రూ వర్ణించారు.

దానితో సంబంధము కలిగిన వ్యక్తులందరు కృషిచేయడముపైనే దాని ప్రధాని విజయముఆధారపడిఉందన్నారు.

"కురుక్షేత్ర" పత్రిక వార్షికసంచికకు పంపిన సందేశములో ప్రధాని పై విధంగా పేర్కొన్నారు. అందులో ఇంకా ఇలా వ్రాశారు"పార్లమెంటుకు లేదా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నిక కావలెనో లేదా జిల్లా పరిషత్తుకు అధ్యక్షుడు కావలెనో లేదా సర్పంచ్ అవావలెనో నేటి కార్యకర్త ఉద్దేశించడము దురదృష్టకరం.

దేశంలో ప్రజల నైతిక ప్రమాణాలు దిగజారుతున్నందుకు ఆవేదన

కొందరికి స్వస్తిచెప్పడమే కామరాజ్ పథకం ఉద్దేశ్యమనడం అర్థరహితం: ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

ప్రభుత్వంలోని కొందరు వ్యక్తులను వైదొలగింపజేయడానికి కామరాజ్ పథకం తాను వేసిన తెలివైన ఎత్తు అనీ అనడం అర్థంలేని విషయమని చెప్పుతూ, దాని సార్థకతపట్ల ప్రధాని నెహ్రూ తమ విశ్వాసాన్ని పునర్వ్యక్తం చేశారు.

ప్రజానీకానికి సేవచేయడానికి ఒక సాధనంగా కాంగ్రెస్ సంస్థను పునరుజ్జీవింపజేయాలన్నది దీని ఉద్దేశ్యమనీ, అట్టి కృషికి పథకపు లోని సీనియర్ వ్యక్తులను తాను ఎన్నుకొనని పక్షంలో కామరాజ్ పథకానికి ఒక లక్ష్యమంటూ, ఒక అర్థమంటూ లేకుండా పోయేదని నెహ్రూ అన్నారు.

నైతిక స్థాయి తగ్గుదలకు నెహ్రూ తీవ్ర ఆవేదన

గాంధీ జయంతి సందర్భంగా ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన ఒక బహిరంగ సభలో భారత ప్రధాని ప్రసంగిస్తూ, దేశంలోని ప్రజానీకంలో నైతిక ప్రమాణాల తగ్గుదలపట్ల తీవ్రమైన ఆవేదనను వెల్లడించారు. అనినీతిలం గొండితనంవంటి వ్యాధులను సమాజంనుండి నిర్మూలించడానికి ప్రజలు సహకరించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

ఇండియాను స్వయంశక్తి సామర్థ్యాలుగల దేశంలా చేయాలన్న అవశ్యకతను నొక్కిచెపుతూ, బొగ్గుకారు ఉక్కుకర్మాగారాన్ని ఇండియా తనంతటతానుగా నిర్మించుకోడానికి ప్రయత్నిస్తుందని శ్రీ నెహ్రూ అన్నారు.

పదవికోసం ప్రాకులాట: ప్రధాని బాధ

కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బిహార్-లలో పదవికోసం పడుతున్న పడని యాతనల తీరునుచూస్తే తనకెంతో బాధ కలిగిందని ప్రధాన మంత్రి అన్నారు. అయితే ఒక విధంగా ఇది తమ అభిప్రాయాలను అమలుపర్చుకోడానికి ప్రజలకు అవకాశం కల్పిస్తుందని నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"కామరాజ్ పథకం అమలు సందర్భంలో బయటికివచ్చిన బలహీనతలు స్వయంగా మన బలహీనతలే ఏ విధంగానూ అది ఏ పథకంపై ప్రతిబింబించవు"

రక్షణ యత్నాలపట్ల అలసత్వం తగదు

చైనా నిషయం ప్రస్తావిస్తూ, ఎట్టి అవాంతరాన్నైనా ఎదుర్కోడానికి ఇండియా సన్నద్ధంగా ఉండాలనీ, రక్షణ ప్రయత్నాలపట్ల అలసత్వం వహించరాదనీ నెహ్రూ పేర్కొన్నారు. రక్షణ వ్యయ భారాన్ని ప్రధానంగా భారత ప్రజలే వహించవలసి ఉంటుందని తెలిపారాయన. అందువల్ల ఎంత భారంగా వున్నప్పటికైనా సరే, కొత్త పన్నులను భరించవలసి ఉంటుందని ప్రధాని చెప్పారు.

పాక్‌తో పరిష్కారానికి భారత తహ తహ

పాకిస్తాన్ విషయం ప్రస్తావిస్తూ, వారితోగల వివాదాలన్నింటినీ పరిష్కరించుకోడానికి ఇండియా ఆతురతతో ఉన్నదన్నారు, "పాకిస్తాన్ శ్రేయస్సును మనం కోరుతున్నాము. అయితే వారి కోరికలు విచిత్రంగా ఉన్నాయి" అన్నారు.

కామరాజ్ పథకం చరిత్ర

కామరాజ్ పథకం చరిత్రను పేర్కొంటూ దాన్ని మొదలు శ్రీ కామరాజ్, బి. పట్నాయక్ మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి రూపొందించారని చెప్పారు.

"దాన్ని మొదటిసారి నాతో ప్రస్తావించినప్పుడు, శ్రీ కామరాజ్ పట్నాయక్ ఉభయులూ దాన్ని అంతకు ముందే చర్చించుకొన్నారు. దాన్ని గురించి వేర్వేరుగానూ, సంయుక్తంగానూ వారు నాతో చెప్పారు. ఆ అభిప్రాయం నాకు నచ్చింది. కాంగ్రెసు సంస్థగత వైభవాన్ని పునరుద్ధరింపచేయడానికీ, దేశానికి మేలుకూర్చడానికీ అది సహకరించగలదన్న అభిప్రాయం కలిగింది" అన్నారు ప్రధాని నెహ్రూ.

"అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆ పథకాన్ని ఏకగ్రీవంగా మహోత్సాహంతో ఆమోదించిన తర్వాత దేశంలోని వందలాది మంత్రులు మరియు ఇతరులు తమ రాజీనామాలను నాకు పంపారు" అని తెలిపారు నెహ్రూ.

రాజీనామా ఆమోదానికి బక్షీ వత్తిడి

"కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ పేరును ఆయన బక్షీ బలవంతం చేయగా ఈ పథకంలో చేర్చుకోబడింది. తాను రాజీనామాచేసి, తీరాలనీ, అనధికార స్థాయిలో ప్రజాసేవకు తాను అంకితం కావాలనీ బక్షీ అన్నారు" నిర్మొహమాటంగా చెప్పాలంటే, బక్షీ బలవంతంచేసి ఉండని పక్షంలో, ఆయన రాజీనామాను నేను అంగీకరించి ఉండేవాడిని కాదు. ఎందుకంటే కాశ్మీర్‌లోని పరిస్థితులు ఎలా ఉన్నాయంటే అక్కడ ఆయన కొనసాగడంవల్ల ఎక్కువ సహాయం కలుగుతుంది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

"కామరాజ్ పథకం కింద ప్రభుత్వపరంగా నేను రాజీనామా సమర్పించాను. కాంగ్రెస్ సంస్థలోని స్నేహితులు ఆ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. నేను అలా చేయరాదని చెప్పారు" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

కామరాజ్ పథకాన్ని ఆమోదించినందుకు, అమలుపర్చినందుకు తాను తెంతమాత్రమూ విచారపడటంలేదనిఆయన అన్నారు. ఈ పథకం అమలులో ఇబ్బందులు కలిగినప్పటికీ, అది ఉపయోగకారి కాగలదనడంలో తనకెంత మాత్రంఅనుమానంలేదని ఆయనఅన్నారు.

ఈ పథకాన్ని ఏ.ఐ.సి.సి పరిశీలనకు పెట్టినప్పుడు, దాన్ని ఏ ఒక్క వ్యక్తి వ్యతిరేకించలేదని ప్రధాని తెలిపారు. అయితే, అది ఆమోదంపొందినతరువాత, సంస్థాగతమైనపని చేపట్టడానికి పదవికి ఎవ్వరు స్వస్తిచెప్పాలి అన్న సమస్య తలఎత్తినది.

సంస్థాగత కృషిచేయడానికి వ్యక్తులను ఎన్నుకొనే బాధ్యత నాపై పెట్టబడినది. ఇది చాలా గొప్ప బాధ్యత. ప్రజలలో అత్యంత అభిమానం, పలుకుబడిగల వారినే నేను ఎన్నుకున్నాను" అన్నారు ప్రధాని.

హైద్రాబాద్

ఇక్కడ గాంధీజయంత్యుత్సవ సందర్భముగా ప్రాతఃకాలము నుండి సాయంకాలమువరకు నిర్విఘ్నముగా సూలు నడపడము ప్రధాన విశేషము.

రాష్ట్ర సర్వోదయమండలి, రాష్ట్ర ఖాదీ మరియు గ్రామపరిశ్రమలబోర్డు, అఖిల భారత ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్, రాష్ట్ర ఖాదీ సమితి, సంయుక్త ఆధ్వర్యాన ఈఉత్సవాలు జరిగినవి. ప్రభాత్ ఫేరీ సామూహిక ప్రార్థనలు జరిగినవి. శ్రీబ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

గాంధీ జీవితాన్ని తెలియచేసే ఫిలిమ్ ఒకటి ప్రదర్శించడము నేటి ఉత్సవములో చెప్పుకోదగ్గ విశేషము. "కీర్తిశేషులు" అను డ్రామా ప్రదర్శితమైనది. గాంధీ జయంతిని పురస్కరించుకొని "జాతీయ పారిశుద్ధ్యదినం" నగరంలో జరిగినది. పదుంజులపాటు ఈ పారిశుద్ధ్య కార్యక్రమము కొనసాగుతుంది.

జమ్మూ

జమ్మూలో మౌలానాఆజాద్ స్టేడియమువద్ద 1500 మంది ఎన్. సి. సి. క్యాడెట్లు (బాలురు-బాలికలు) సైనిక విన్యాసములో పాల్గొన్నారు.

మాతృదేశ సంరక్షణకు లడాఖ్, నేపా రంగాలలో ప్రాణపరిత్యాగము చేసిన ఏడుగురు సైనికుల భార్యలకు తల్లులకు ప్రతి ఒక్కరికి వెయ్యిరూపాయల నగదు రొక్కాన్ని జమ్మూ డిప్యూటీ కమిషనర్ ప్రదానం చేశారు. జాతీయ రక్షణకు వసూలుచేసిన రెండు వేల రూపాయలనుకూడ

అఖిల భారత చెరుకు పంట పోటీలు

న్యూఢిల్లీ, అక్టోబరు 3

అఖిల భారత చెరుకు పంట పోటీలు 1968-64ను భారత కేంద్ర చెరుకు సంఘం నిర్వహిస్తున్నది. ఈ పోటీలు పక్సాలీ, అడ్‌సాలీ, రాయీన్, స్వల్పకాలిక పంటలకు ఉత్తర ప్రాంతానికీ దక్షిణ ప్రాంతానికీ వేర్వేరుగా పోటీలు నిర్వహించబడతాయి. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పంటకు ఒకటి చొప్పున మొత్తం మూడు నగదుబహుమతులు యివ్వబడతాయి. మొదటి బహుమతి వచ్చిన వారికి పతకాలు కూడా బహూకరిస్తారు.

వీటికితోడు మూడు వెండి షీల్డులు కూడా యిస్తారు. ఒక్కొక్క ప్రాంతములో ఈ పోటీలో పాల్గొనే అన్ని రకాల చెరుకు విషయంలో ఒక హెక్టరుకు అత్యధిక పంట పండిన రాష్ట్రానికి ఆ షీల్డు బహూకరిస్తారు. ఉత్తర ప్రాంతంలో స్వల్పకాలిక చెరుకు పంట విషయంలో అత్యధికపంటపండించినచెరుకు రైతుకుమూడవ షీల్డుబహూకరిస్తారు.

అఖిల భారత చెరుకు సంఘం ఈ పోటీలను 1956 57 నుంచీ నిర్వహిస్తున్నది. ఈ పోటీలు కల్పించిన ప్రోత్సాహం ఫలితంగా ఉత్తర ప్రాంతములో ఎకరానికి 89.12 టన్నుల చెరుకు, దక్షిణ ప్రాంతంలో ఎకరానికి 150.51 టన్నులు పండించిన సందర్భాలు ఉన్నాయి.

కుటుంబ నియంత్రణపై చిత్రానికి 25 వేలు బహుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 3

ఈ సంవత్సరం ప్రదర్శనకు అమోదించబడిన ఉత్తమ కుటుంబనియంత్రణ చిత్రానికి 25 వేల రూపాయల నగదు బహుమతిని ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

వివిధ భాషలలో కుటుంబనియంత్రణపై తీసిన చిత్రాలను బొంబాయి, మద్రాసు, కలకత్తాలోని ప్రాంతీయ కమిటీలు ప్రాథమిక పరిశీలన జరిపి ఎన్నిక చేస్తాయి. పోటీలో చేరిన తేదీను డి 13 వారాలైనా ప్రదర్శించబడిన చిత్రాలే పరిగణింపబడతాయి.

ప్రాంతీయ కమిటీలు ఎన్నిక చేసిన చిత్రాలనుండి కేంద్ర కమిటీ ఉత్తమ చిత్రాన్ని ఎన్నుకుంటుంది.

....—....

సినీ - జగత్తు

నేటి పత్రికలో ప్రచురించ బడవలసి ఉన్న "సినీ- జగత్తు" శీర్షిక ఈ వేళ ప్రచురించబడుట లేదు. అక్టోబరు 6వ తేదీ ఆదివారం పత్రికలో ఈ శీర్షిక ఈ సారి ప్రచురింపబడ గలదు.

....—....

బొంబాయి, అక్టోబరు 3

బ్రిటన్‌లో భారత హైకమీషనరుగా పనిచేసిన ఎం. సి. ఛాగ్లా నిన్న ఉదయములండన్ నుండిఇక్కడికిచేరారు



మెదక్ జిల్లాలోని ఘనపూర్ అడవుల్లో అమెరికా టూరిస్ట్ ఏజంట్లు అక్టోబరు 1 వ తేదీన వేటకు వెళ్ళినప్పటి దృశ్యం.

ములుకనూరు గ్రామీణ బ్యాంకు

నూతన కార్యవర్గపు ఎన్నికలు

ములుకనూరు, అక్టో 3

ములుకనూరు గ్రామీణ సహకార బ్యాంకు ఆరవమహాసభ శ్రీ ఎ. కె. విశ్వనాథరెడ్డి అధ్యక్షతన సెప్టెంబరు 22న జరిగినది.

బ్యాంకు కార్యదర్శి శ్రీ పి. చంద్రయ్య నివేదికను వినిపించిరి. ఆ నివేదికననుసరించి జూన్ ఆఖరు నాటికి బ్యాంకుఆర్థికపరిస్థితి క్రింది విధముగా నున్నది.

సభ్యులన ఖ్య 1685, వాటాధనం రూ 84,858 లు, డిపాజిట్లు రూ50925లు, భవననిధిరూ17,339లు జామనిధి రూ 9933లు, ధరలమార్పిడి నిధి రూ 11,183లు, సి.సి.బి. ఇవ్వవలసిన బాకీలు రూ4,74,824లును పంచవలసిన లాభములు రూ 23492లును, 1962-63 సంవత్సరపు నికరలాభము రూ 18,454లును ఇతర సంస్థలలో వాటాలు రూ 55810లును, వినిమయం రూ 9500లును, భూమి, భవనములు రూ 83441 లును, మూలనిలువ రూ 2,05,982లును, సభ్యుల నుండి రావలసిన అప్పులు రూ 4,25,16 లును, నాలుగు స్వతగోదాములు కలిగియున్నది.

రైతుల అవసరములకు సకాలమునకు ఎరువులను రైతులకు అందచుటకు వీలుగా వంగర, గోపాలపురం, కొత్తకొండ, ములుకనూరు గ్రామములలో ఎరువుల డిపోలు పెట్టి రూ 4.44,828లు నిలువచేయు ఎరువులు, ఇతర సామగ్రి రైతులకు అందించబడుటయేకాక కమీషన్ పైన 42 కరెంటు మోటార్లును, 3 ఆయిల్ ఇంజనులను రైతులకు సప్లయిచేయబడినవి. ఈ విధముగా బ్యాంకు చేసిన వ్యవహారముపైన రూ 18454 లు గడించుట జరిగినది. ఈ సంవత్సరము రైతుల ఉత్పత్తులను నిలువచేసికొని, ఆ నిలువలపైన అప్పులు ఇచ్చుట పారంభింపబడినది. సభ్యులు జమచేయుచున్న పొదుపుడబ్బిల్లను ఆపివేయవలెనని ఒక తీర్మానం ఓటింగ్‌కు గైకొనగా మహాసభయందు పాల్గొనిన 338మంది సభ్యులలో 5గురు మాత్రం తీర్మానమునకు అనుకూలముగా ఓటు చేసిరి. మిగిలినవారు వానిని వ్యతిరేకించి, డిపాజిట్ల సేకరణను బలపరిచిరి.

తర్వాత జరిగిన ఎన్నికలలో 1963-65 సంవత్సరములకు శ్రీయుతులు ఎ. కె. విశ్వనాథరెడ్డి అధ్యక్షులుగాను, పి. చంద్రశేఖరరావు ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎ. రాజారెడ్డి కోశాధిపతిగాను, శ్రీ డి. వెంకటరావు, ఎ. నరసింహారెడ్డి, చి. రామన్న, పి. మాధవరావు, వి. నరసింహస్వామి, భూపతిరుద్రయ్య, దాడవటి రెడ్డి విశ్వ ఆదిరెడ్డి కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిరి.

....—

బూర్గుల గ్రామ యాదవసంఘ నిర్మాణం

బూర్గుల, అక్టో 3

కర్నూలు జిల్లా యాదవ సంఘము వారు డోన్ తాలూకా బూర్గుల గ్రామమున యాదవ సంఘ సమావేశము ఇటీవల జరిపారు. ఈ సమావేశమునకు కర్నూలు జిల్లా యాదవసంఘ అధ్యక్షులు అయిన శ్రీ వి. జి. ఎల్లయ్య అధ్యక్షత వహించినారు. ఈ కింద పేర్కొనబడిన కార్యకర్తలు ఎన్నుకొనబడినారు:

ప్రెసిడెంటు: మడుగు నారాయణ, ఉపాధ్యక్షుడు: కుమ్మరి చిన్నగంగన్న, కార్యదర్శి: వి. సుబ్బరాయుడు, కోశాధికారి: వై. లింగన్న.

సభ్యులు: దాసరి కొండయ్య, వై. పెద్ద లింగన్న, గడ్డం రామన్న, శారవెల్ల లింగన్న, చేవుల బాలి లింగన్న.

....—....

రాష్ట్రపతి ఢిల్లీప్రయాణం

బొంబాయి అక్టో 3

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఈవేళ మైలురేరి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఆయన 3 దినాలు ఇక్కడ గడిపారు. నిన్న గాంధీజయంతి సందర్భంగా ఆయన నగరంలోని అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం

చేవెళ్ళ, అక్టోబరు 3

చేవెళ్ళ గ్రామములోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము పదవ వార్షిక మహాసభ గడచిన సోమవారం నాడు జరిగినది. 63-64 బడ్జెటు అంచనా ఆమోదించబడింది. తర్వాత ఈ క్రింది వారితో కొత్త కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడినది.

కె. కిష్టయ్య [అధ్యక్షులు], పి. భీమయ్య (ఉపాధ్యక్షులు), యస్. రాములు (కార్యదర్శి), డి. పెద భీమయ్య (కోశాధిపతి), గవ్వల వెంద్రయ్య, రగకిష్టయ్య, ఓజిని వెంకయ్య, బీర్లమల్లయ్య, దాసరి వెంకయ్య [సభ్యులు.]

వరంగల్ పారిశ్రామిక క్షేత్రం పరిశ్రమదారుల సంఘం

వరంగల్లు, అక్టో 3

వరంగల్ పారిశ్రామిక క్షేత్రానికి సంబంధించిన పరిశ్రమదారుల సంఘ ఎన్నికలు శ్రీ గోపాలరావు అధ్యక్షతన జరిగి ఈక్రింది కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది:

అధ్యక్షులు శ్రీ వి. సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ డి. చంద్రమౌళి, కార్యదర్శి శ్రీ కె.వి. నరసింహారావు, కోశాధ్యక్షులు శ్రీ కె. ఎస్. మూర్తి, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు గోపాలరావు టి.వి. రెడ్డి, గోపిరెడ్డి, కోటేశ్వరరావు, బూధర్ రెడ్డి.

—



హైదరాబాద్-ఎ

అక్టోబరు 5-శనివారం

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-40 ఆంధ్రా, 6-45భక్తిరంజని (విజయవాడ నుండి కిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగు, 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి కిలే), 7-30 అష్టపదులు (గీతశంకరం నుండి), 7-45 గీత్, భజన్, 8-00 ఆంధ్రా, 8-15 విజయవాడవలె, 8-30 విజయవాడవలె, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల మహామేళనం సంగీతరూపకం రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, 1-30 లలిత సంగీతం 1-40 హిందీ, 1-50 తెలుగు, 2-00 హైదరాబాదు వివలె, 2-10 ఉర్దూ 2-20 హైదరాబాదు వివలె, 2-30 ప్రసార విశేషాలు.

3-30 బాలానందము పిల్లలకార్యక్రమం, 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 నవరస ఉర్దూలో కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 ప్రసంగం హిందీ 7-25 శ్రోతలఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-30 హైదరాబాదు వివలె, 7-45 ఫిల్మ్ సంగీతం, 8-00 ప్రసంగం [ఉర్దూ], 8-10 విరామ సంగీతం, 8-15 పుస్తక సమీక్ష, 8-20 ఢిల్లీ నుండి కిలే, 8-40 విరామ సంగీతము, 8-45 పరిచయ పత్రము, 8 55 ప్రస్తుతాంశం, 9-00 ఆంధ్రా, 9 15 ఉర్దూ, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, (ఢిల్లీ నుండి కిలే), 11-00ఆంధ్రా, 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైద్రాబాదు బి కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైద్రాబాదు మాత్రమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49 02 మీ (6120 కిలోసై)

8 00 హైద్రాబాదు ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, వార్తలు విశ్వము, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6 00 హైద్రాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము (విజయవాడను డి కిలే) 7-40విరామ సంగీతం, 7-45 హైదరాబాదు ఎ వలె, 8-00 రాగలక్షణం సమర్పణ; విజయమూరి వరదరాజ అయ్యంగార్, 8-15 హైదరాబాదు ఎ వలె, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 9-30 హైద్రాబాదు ఎ వలె, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6.40 ఆంధ్రా, 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగు, 7-15 సంగీత శిక్షణ, 7-30 వాద్యబృందం, 8-00 ఆంధ్రా, 8-15 దేశభక్తి గీతాలు. 8-30 ఎన్ పి ఖి. జగన్నాథాచార్యులు, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే), 1-00 రేడియో కళాశాల (హైద్రాబాదునుండి కిలే), 1-30 భారతదేశం: చైనాభూతం, 1-40హిందీ, 1-50 తెలుగు, 2-00 వాతావరణసూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మన అటవీ జంతువుల పద ప్రసంగం, 7-40 గానసుధ, 8-00 కల్పలతకోతలు కోరినపాటలు, 8-30, ఢిల్లీ నుండి కిలే. 8-40 లలిత సంగీతము. 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆంధ్రా, 9-15 భారత్-చైనాభూతం, 9-25 పల్లెపాట, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము [ఢిల్లీ నుండి కిలే] 11-00ఆంధ్రా, 10-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన

—....—

సికింద్రాబాద్‌లో ప్రాంతీయజాయింట్ రిజిస్ట్రార్ కార్యాలయం

గాంధీ జయంతినాడు ప్రారంభోత్సవం

సికింద్రాబాదు, అక్టోబరు 3

సహకారశాఖను పునర్మించి సికింద్రాబాద్, కర్నూలు, విజయవాడ, కాకినాడల్లో నాల్గు ప్రాంతీయ జాయింట్ రిజిస్ట్రార్ కార్యాలయాలి ఏర్పరచాలన్న ప్రభుత్వనిర్ణయం ప్రకారం నిన్న గాంధీజయంతినాడు సికింద్రాబాద్ రాష్ట్రపతిరోడ్‌లో ప్రాంతీయ కార్యాలయానికిప్రాంతీయజాయింట్ రిజిస్ట్రార్ శ్రీ కె. సూర్యనారాయణ ప్రారంభోత్సవం జరిపారు. ఈ కార్యాలయం కింద హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలుంటాయి.

ఆయన "సహకారజ్యోతి"ని వెలిగించి ప్రారంభోత్సవం జరిపారు.

హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వెంకట్ రావు మాడం వాజిరయ్యారు.

(రెండవ పేజీకి తరువాయి)

తాలలో కాంగ్రెస్ కార్యకర్తలు వారంరోజులపాటు పదయాత్ర, పారంభించడం ఇక్కడ గాంధీ జయంతి విశేషం.

టి. వి సీల్ విక్రయం

ఢిల్లీలో టి. వి. సీల్ విక్రయ ఉద్యమం 117 వ రోజును ప్రధాన మంత్రి సెహగల్ ప్రారంభించారు. ఒక్కొక్కటి 10 న. పై. ఖరీదుగల 200 సీళ్ళను ప్రధాని కొన్నారు

—

సర్వోదయపర్వం; గాంధీజయంతి

హైదరాబాద్, సెప్టెం 3

హైదరాబాదు కేంద్ర సర్వోదయ పాత్ర కార్యాలయములవారు చిక్కడపల్లి కార్యాలయమున వినోబాజయంతి అనుగుణముగా జరుగు సర్వోదయ పర్వసందర్భమున గాంధీజయంతి జరిపారు. ఉదయం ప్రార్థనానంతరం సర్వోదయ సిద్ధాంతములుగల అట్టలను ప్రదర్శింపుచు రఘుపతిరాఘవరాజారాం పాడుచు అరుంధతి పాఠశాల బాలికలతో కలిసి శ్రీ దాసయ్య అధ్వర్యమున నగర సంకీర్తన జరిగింది. కార్యాలయముపై డాక్టరు శ్రీ బాలకృష్ణ జండాప్రతిష్ఠచేసారు. బాలబాలికలకు, మధుపదార్థములు పంచిపెట్టబడినవి. పిమ్మట సామూహిక అఖండ సూత్రయజ్ఞము గావింపబడినది. విద్యార్థులకు అన్నప్రదానం చేయబడినది సాయంత్ర చిక్కడపల్లి కార్యాలయంవద్ద అడ్వొకేట్ శ్రీ గురునాథరావు అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడింది. పండిత్ రాజశర్మా చార్యులు సేవానిరతిలో మానవధర్మం ఉపనిషత్తులు మున్నగువాటిపై వక్కాణించారు. శ్రీ ఏలేశ్వరాచార్యులు గాంధీ శాంతి, అహింసాచరణలకు కార్యమాదిగా ఆచరణ చేసిన సాధనలను గాంధీజీవితచరిత్రనుండి ఉద్ఘాటించారు. శ్రీ ఎం మోహనరావు (సీతాఫలమండి సర్వోదయ ప్రధాన కార్యకర్త) కూడా ఉన్యసించారు. సర్వోదయ పాత్ర కార్యాలయము వారు నమపు చున్న కుట్టు, హిందీ, సంగీత తరగతులతో పాటు బాల బాలికల ప్రాథమిక పాఠశాల స్థాపించి ట్లు తెలుపబడింది. చిక్కడపల్లి ప్రధాన కార్యకర్తి జి. సరోజినమ్మచే పంచనమర్పణ గావింపబడెను.

నేడు సా॥ 3-0 గం॥ ప్రారంభం

అలంకార్ చిత్రా (హైద్రాబాద్) సమర్పించు:

నాగదేవత

—తెలుగు—

రీగల్ సెలెక్టు

ఖైరతాబాద్ బోలారం

ఆటలు: 3-00, 6-15, 9-30

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

3 వ వారము

మన సమాజంలో జరిగే ప్రతి సంఘర్షణకు దర్పణము వటి చిత్రం

సదాలిన్ చిత్రాన్:

బేగాన

* ధర్మేంద్ర, సుప్రియ, సైలేష్‌కుమార్, మాధవి, బద్రిప్రసాద్, సునిల్ కుమార్, ఆగ.

రాయల్ - హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

అందోలు తాలూకా స్వర్ణకార్మిక సంఘ ఎన్నికలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, అక్టో 3

అందోలుతాలూకాస్వర్ణకార్మికసంఘ ఎన్నికలు తమధ్యస్థానిక శ్రీ బాలాల బ్రహ్మయ్య గృహములో సమీప వందసదస్యుల సమక్షంలో శ్రీ లింగంపేట వెంకటేశం అధ్యక్షతన శ్రీ ఎల్. నరసింహులు కార్యవర్గాన్ని ప్రతిపాదించగా ఈక్రింది విధముగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.

అధ్యక్షులు శ్రీ లింగంపేట వెంకటేశం, ఉపాధ్యక్షులు లింగంపేట నరసింహులు, కార్యదర్శి శ్రీ బాలాల బ్రహ్మయ్య, సహాయకార్యదర్శి శ్రీ ఎస్. వీరయ్య డాకూరం, ఆర్గనైజరు శ్రీ యస్. వాసుదేవ్ పెద్దాపురం, కోశాధికారి యస్. బాలాజీరావు మరో పదిమంది సభ్యులు కూడా ఎన్నుకోబడ్డారు.

మీ ఇంటికి, ఆఫీసుకు దివ్యమైనవి...

ఖీరా

స్టీల్ క్యాబినెట్లు

ఆధునికమైన మెషీన్లతో యీమధ్యనే పెద్దది చేయబడిన బొంబాయిలోని మా కార్ఖానాలో ఆధునికమైన ఉత్పత్తి పద్ధతులలోనే ఖీరా స్టీల్ క్యాబినెట్లు తయారుచేయబడుతున్నాయి. తుప్పు పట్టుకుండా మరియు తినివేయబడకుండా ఉండే స్టీలునుండి తయారుచేయబడిన ఖీరా క్యాబినెట్లకు 3 విధములుగా కాళమువేసే ఏర్పాటు కలదు. వీని షెల్వులను మీ యిష్టమువచ్చినట్లు అమర్చుకోవచ్చును మరియు వాటి మెరుగు చాల కాలము ఉంటుంది.

ఖీరావారి అధికారముపొందిన డీలర్ల వద్ద అన్ని ముఖ్య కేంద్రములలోను అమ్మబడుతున్నాయి

Khira

ఖీరా స్టీల్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-54

KSW-4368

అధికారము పొందిన డీలర్లు:

హైదరాబాద్: మహ్మద్ ఇబ్రాహీం అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

ఏలూరు: కొడాలి గోపాలకృష్ణారావు విశాఖపట్నము: కేపియర్ ఏజెన్సీస్.

రాజమండ్రి మరియు విజయవాడ: శ్రీ రామా కార్పొరేషన్.

14 వ సంయుక్త వారం!



రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-45, 6-00, 9-30

4 వ సంయుక్త వారం!

హృదయాలను కదలించే హృద్యంగమ చిత్రం.

ప్రణయం: నూతన దృక్కోణములతో అనువాదము నిన్నిచేతములు గలవు.

సంగీతం: నూతన బాణీలతో అందించిన వినూత్న సంగీతం.

రంజీత్ ఫిల్మ్స్:

అకేలి మత్ జైయో

సంగీతం: మదన్ మోహన్

తా॥ మీనాకుమారి, రాజేంద్రకుమార్, మినోముంతాజ్, చార్లీ, ఆగ.

దిల్‌షాద్ (హైద్రాబాద్) మనోహర్ (సికింద్రాబాద్)

ఆటలు: 3-15, 6-30, 9-30.

2 వవారం విజయ-లాలాగూడ్. అప్సరా-పారంగాబాద్

మెరక్స్: అమృత్ ఆర్ట్ పిక్చర్స్ బ్యానరు విడుదల

గృహిణికి ఆనందం తావలసినంత తీరిక గృహంచూస్తే దర్జా, కంటికింపైన హొందు. భర్తను చూచుటకు గర్విస్తుంది...

తన పట్లు కూడాను డెట్‌తో ఆమె ఉతికిన బట్టల సందర్భంలో కూడా గర్వమే.

రెట్ బట్టలను ఉతుకుటయే గాక...అది వాటిని మెరయు చుండునట్లు శుభ్రపరుస్తుంది.

నవనాగరీకంగా పుండండి...! సగర్వంగా ఉతుకగలిగించేది రెట్-సింథెటిక్ డిటర్జెంట్!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

shilpi som I tel

సున్నితముగాను, నిరవధికంగాను వ్రాయుటకు

ట్రెస్ట్ పెన్స్ (రిజిష్టర్డు)

సమ్మకంగా, మన్నిక అయినవి

సోల్ ఏజంట్లు:

ట్రెస్ట్ పెన్ కంపెని

15-6-567, సిద్ధంబర్ బజార్: హైద్రాబాద్-12.

(SABA)

మెసర్ కల్యాణసూర్యనారాయ
ఉస్మాన్‌షాహీ అండ్ కమీషన్ ఏజంటు
నం. 41412 (42262)
హైదరాబాద్, అక్టోబరు 3
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు	
పాలాకులుబియ్యం	57-00 60-00
కుజ్జులు	60-00 68-00
19 నెంబర్లు	55-00 58-50
దొడ్డబియ్యం	53-00 54 50
జనంగి	54-00 56-00
వానకరాములు	59-00 63-00
బంగారు తీగెలు	70 00 72-00
గొట్టెబియ్యం	48-00 51-00
24 నెంబర్లు	69-00 71-00
ఎస్.కె.కె. బియ్యం	68-00 70 00
కొత్తసాంబర్లు	65-00 77-00
పాతసాంబర్లు	68-00 79-00
తుముమబియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	80-00 84 00
చట్టజొన్నలు	80-00 87-00
తెల్లజొన్నలు	89-00 44-00
పసుపు	139-00 148-00
కందులుపెద్దవి	65-00 70-00
కందులుచిన్నవి	55-00 65-00
మినుములు	55-00 58-50
సెనగలు	49-00 51-00
పెసలు	87-00 44-00
ఉలవలు	80-00 31-00
బెల్లం	105-00 110-00
మిరపకాయలు	180-00 255-00
చింతపండు	45-00 60-00
ఉల్లిగడ్డ	20-00 29-00
యెల్లిగడ్డ	60-00 65-00
తెల్లనువ్వులు	80 00 100-00

బి.యెడ్. ఉపాధ్యాయ విద్యార్థుల కడగండ్లు

తక్షణం తొలగించాలంటూ రాజధాని సభలో అభ్యర్థన

హైదరాబాదు, అక్టో 3

రాష్ట్రంలో 63-64 సంవత్సరానికి శిక్షణ పొందుచున్న బి. యెడ్. ఉపాధ్యాయ విద్యార్థులకు మేనేజిమెంటు స్వరూప విచక్షణలేకుండా 1-11-56 తర్వాత నియమింపబడిన ఉపాధ్యాయులకు కూడ అనుపర్తించేట్లు పూర్వపు సంవత్సరములలోవలెనే సంపూర్ణవేతనములు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ గతవారం యిచట జరిగిన బషీర్‌బాగ్ బి.యెడ్. కాలేజ్ రెక్టర్ యూనియన్ ఆధ్వర్యాన జరిగిన ప్రత్యేకసభ తీర్మానం చేసింది. హిమాయత్‌నగర్‌లోని రాష్ట్రోపాధ్యాయ సంఘకార్యాలయమున జరిగిన యీ సభకు శ్రీ వి.పి. రాఘవాచారి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ యోగీంద్ర, యూనియన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ పి. వి. రామకృష్ణారావు ప్రభృతులీసభలో ప్రసంగిస్తూ విద్యాశాఖలో తరచుమారుచున్న జీ ఓలుఉపాధ్యాయ వృత్తిలో నిస్పృహకు కారణమని ఉద్ఘాటించారు

ఆముదాలు	56-00 58-00
ధనియాలు	55-00 65-00
కుసుమలు	44-00 48-00
ఇలాయిచిల్కు పెద్దది	107-00 110-00
ఇలాయిచిల్కు సంకిళి	80-00 85-00
జన్నిగోధుమలు	51-00 68-00
శర్‌బతిగోధుమలు	51-00 57-00
కందిపప్పు పెద్దది	90-00 94-00
కందిపప్పు చిన్నది	85-00 89-00
సెనగపప్పు	56-00 61-00
మినుపపప్పు	88-00 88-00
పెసరపప్పు	55-00 61-00
పల్కు నూనె 10కిలో	18-75 19-00
కల్నిపిండి	25-00
పత్తిగింజలు	

అంతర్‌జాతీయ సహకార సంవత్సరం

ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి సమర్థన

న్యూయార్కు, అక్టో 3

ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా పరిగణించాలన్న భారత ప్రధాని శ్రీ నెహ్రూగారి సూచనను ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి వెలీమెరీ కోస్కీ నిన్న ఐక్యరాజ్యసమితి ముందు తగు చర్యలు గైకొనడానికి ఇందువల్ల విస్తృతావకాశాలు లభిస్తాయని పేర్కొన్నాడు.

ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ వ్యవహారాల చర్చలో పాల్గొంటూ ఈ అభిప్రాయం వెల్లడించారు.

నిర్మలయిపబడిన సీట్లకోటాలో 50వ శాతము ప్రకారికివ్వబడినవికాలుట్టి వేతనములిచ్చుటవలన గత సంవత్సరం అయిన ఖర్చులో సగమే కాగలదనియు 1958వ సంవత్సరములో ప్రభుత్వమిచ్చిన హామీని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ నిర్వాణానంతరం నియమితులైన అశిక్షిత పట్టభద్రులకు ప్రభుత్వమే ట్రెయినింగ్ సౌకర్యము కలిగించాలనియు, విద్యాశాఖ డైరెక్టరు ఆదేశానుసారము ట్రెయినింగుకొరకు నిర్బంధముగా రాజీనామా యిప్పించుట అనుచితమనియు, యీ సంవత్సరము రాష్ట్రప్రభుత్వం విద్యావసరాల నిమిత్తం కేటాయించిన రు. 20 లక్షల నుండి బి. యెడ్. విద్యార్థుల శిక్షణకై సుమారు రెండు లక్షలు ప్రత్యేకించిన ఉచితముగా నుండగలదని తీర్మానము చేయబడినది. బి. యెడ్. విద్యార్థిసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. రామనాథం సంఘసభ్యులను పరిచయముచేస్తూ బి. యెడ్. విద్యార్థుల కడగండ్లను నివేదించారు. శ్రీ మొక్కచేళ్వరరావు సంఘ సుతరఫున కృతజ్ఞతలు తెలియచేశారు



మదనపల్లిలో ఈనెల మొదటితేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పశువైద్యశాల భవనాన్ని తెరచారు.

నిర్మల చేనేతసహకార వార్షికమహాసభ తీర్మానాలు

నిర్మల, అక్టో 3

నిర్మలచేనేత సహకారసంఘ 14వ, వార్షికమహాసభ సెప్టెంబరు 29 నాడు జరిగినది. ఉదయము శ్రీజాపాశెట్టి (పురపాలక సంఘాధ్యక్షులు) సహకార పతాకారోహణ గావించిరి. సంఘకార్యవర్గ సభ్యులు మరియు వాటాదారులు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ సహకారశాఖవారుకూడ ఈఉత్సవములో పాల్గొనిరి.

సాయంకాలము శ్రీ జలుద చిన్నలింగం (సంఘాధ్యక్షులు), అధ్యక్షతన విఠలేశ్వర ధర్మశాలలో మహాసభ ప్రారంభమైనది. సంఘ సభ్యులు మరియు వాటాదారులు. సహకారశాఖ శ్రీ డి. గంగాధరరావు (ఇన్స్పెక్టర్) కూడ పాల్గొన్నారు.

సంఘవార్షికనివేదిక 1962-63 లెక్కలను చదివి వినిపించి ఏకగ్రీవముగా అంగీకారం పొంది ఒప్పుకోనయినది.

ఒకటి, రావలసిన అప్పులవిషయమై బాకీలపట్టిక చదివి వినిపించబడినది. దీర్ఘకాలపు బాకీలు, సంతకము లేని బాకీలు ఇచ్చినవారిపై బాధ్యతఉండగలదని మహాసభ ఏకగ్రీవముగా నిర్ణయించి వారిపై దావాలు చేసి తీసుకొన్నవారు డబ్బు పొందలేదు అని రుజువుచేసినట్లుఅయితే ఇచ్చినవారిపై తగు పాల్సికారువాయిలు చేయుటకు ఒకనెలలో చేయుటకు ఏకగ్రీవముగా ఆమోదించనయినది.

రెండు ఉత్పత్తిదారులకు ఉత్పత్తి విషయం తప్ప ఇతరులకు బాకీ ఇవ్వకూడదని స్పష్టంగా తీర్మానించనయినది. ఈ తీర్మానం విరుద్ధముగా యెవరన్నా ఇచ్చినట్లు అయితే వారు నేరస్తులు, ఇట్టి డబ్బుకు వారే బాధ్యులు. అని తీర్మానించనయినది. సంఘ నియమావళి చాల పురాతనకాలంలో రిజిస్టరు చేయబడినది. అందులో తగు సౌకర్యములు లేనందున మాడల్ బైలాస్ మనకగ్రీవంగాఆమోదించుతూ రిజిస్టరు చేయించుటకయి పంపుట కొరకు తీర్మానించనయినది.

ఎన్నికయిన సభ్యులు: (అధ్యక్షులు మరియు కార్యదర్శి, కోశాధికారి) బాధ్యతలో ఉన్నవారు తగు జమానతు ఇచ్చి తీరవలయునని ఏకగ్రీవముగా తీర్మానించనయినది. మరియు జమానతులు దాఖలుచేసినప్పుడే వారు జాయిజా పొందుటకు అర్హులు కాగలరు అని తీర్మానించనయినది.

వచ్చే సంవత్సరము 1963-64వ బడ్జెట్ మహాసభలో ప్రవేశపెట్టి చదివి వినిపించి ఆమోదించనైనది.

నూతన కార్యవర్గ ఎన్నికలు

అధ్యక్షులు: శ్రీ గుమిడ్యాల లక్కయ్య (నిర్మల్), ఉపాధ్యక్షులు: శ్రీ ఆడెపు చిన్నమల్లయ్య (నర్సాపూర్), కార్యదర్శి: శ్రీ మైసర్ల రాజారాం [నిర్మల్], కోశాధికారి: శ్రీ జలుద పెద్దలింగం (నిర్మల్), డైరెక్టర్: శ్రీ పెండెం భూమన్న (నిర్మల్), డైరెక్టర్: శ్రీ మ్యాక నరసింహులు (నిర్మల్), డైరెక్టర్: శ్రీ బి. వెంకట్ రాజం (నిర్మల్), డైరెక్టర్: శ్రీ అడ్డగట్ల రాజేశ్వర్ [నిర్మల్], డైరెక్టర్: శ్రీ గోగుర్ల పెద్దనరసింహులు [శిర్గాపూర్], డైరెక్టర్: శ్రీ జక్కని గంగారాం [కుంటాల], డైరెక్టర్: శ్రీ గోన కూకన్న [కాట్లా].

ఈ పై నూతన కార్యవర్గ సభ్యులను మహాసభ ముందు ఏకగ్రీవముగా ఎన్నుకొన్నది.

మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటీ నిర్మల్ చేనేత సహకార సంఘం నిర్మల్ ప్రతినిధి ఈ సంవత్సరము ఎన్నుకోబడి లేఖ నం:- 508 తేది 23-9-63 ద్వారా మా సంఘము యొక్క ప్రతినిధిని పంపువని కోరినందున ఈ సమస్యను మహాసభలో పెట్టబడినది. ఇందుకు రెండు పేర్లు 1. శ్రీ బైండ్ల వెంకట్ రాజం, 2. శ్రీ అడ్డగట్ల రాజేశ్వర్ పేర్లు ఇవ్వబడ్డవి కాని శ్రీ బైండ్ల వెంకట్ రాజం నెగ్గినందులకు వారిని యీ సంఘ ప్రతినిధిగా పంపుటకు తీర్మానించనైనది.

బెల్‌గ్రేడ్, అక్టోబరు 3

దక్షిణాఫ్రికాతో అన్నిరకాల వాణిజ్య సంబంధాలను తెగతెంపులు చేసుకోడానికి యుగోస్లావియా ప్రభుత్వం నిర్ణయించింది.

ఉన్నతవైద్య విధానాలు

జాతీయసంఘం నియామకం

న్యూఢిల్లీ, అక్టో 3

పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య విద్యా విధానాలను రూపొందించడానికి కేంద్ర ఆరోగ్యమంత్రి, డా. సుశీలానయ్యరు అధ్యక్షత క్రింద ఒక జాతీయసంఘం నియమించబడింది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ రామధ్యాని, ప్రణాళికాసంఘం సభ్యులు ప్రొఫెసరు ధారకు, విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయసంస్థ అధ్యక్షుడూ లేదా సభ్యుడూ, కేంద్ర ఆరోగ్య శాఖ డైరెక్టరు జనరలు, భారత వైద్యశాస్త్ర పరిశోధనా సమితి డైరెక్టరు భారతవైద్యసంఘం అధ్యక్షుడూ-ఈ మొదలైనవారు ఈ సంఘములో సభ్యులు.

వైద్యనిపుణులనూ, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులనిద్దరినీ, వైద్యసంఘాల సభ్యులను కొందరినీ ఈ సంఘములో సభ్యులుగా కో ఆప్టు చేసుకుంటారు.

డాక్టరు డి.ఎస్. రెడ్డి మాస్కోప్రయాణం

హైదరాబాద్, అక్టో 3

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి నిన్న ఢిల్లీ వెళ్లారు. అక్కడినుండి వీరు ఇండో సోవియట్ సాంస్కృతిక కార్యక్రమం క్రింద పంపబడే ముగ్గురు సభ్యుల ప్రతినిధి వర్గంలో సభ్యునిగా మాస్కో పర్యటనకు వెళ్లుతారు.

డాక్టర్ రెడ్డి మాస్కోలో విశ్వవిద్యాలయ స్థాయిలో పరీక్షా విధానం ఏతీరుగా ఉన్నదీ పరిశీలిస్తారు.

మెల్ ఆయిల్ కంపెనీ

జకార్తా, అక్టో 3

దక్షిణ సుమాత్రా ప్లాట్టువద్దగల మెల్ ఆయిల్ కంపెనీ యంత్రాగారాన్ని ఇండోనీషియా ప్రభుత్వము తిరిగి యూరోపియన్ మేనేజ్‌మెంటుకు ఇచ్చివేసిందని అంతర్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

28 వ వారం
బసంత్
ప్రతిరోజు 2-00, 6-00, 9-45
రాజరాజేశ్వరి - వరంగల్
శ్రీలక్ష్మీ శివజ్యోతి ఫిల్మ్స్ వారి:
లవకుశ
నాగేశ్వరీ టాకీస్
కొత్తగూడెం

12వ సంయుక్త వారం
రేపటినుండి: హైదరాబాద్ అంజలి: సికిందరాబాద్

భార్య: ప్రొద్దస్తమానం ఆపిచ్చి బొమ్మలు గీయకపోతే పునర్జన్మ సినిమాచూచి ఆ గోపి గీసినట్టు ఏ ఊహా సుందరినో గీయరాదూ!
భర్త: అలానా అయితే ఇవాతే పునర్జన్మ సినిమా చూసి వస్తాను.
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు
పునర్జన్మ
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి
సాహస కృత్యములకు ప్రాధాన్యత వహించిన చారిత్రాత్మకమైన
హైద్రాబాద్ దృశ్యములచూచి ఆనందించండి.
కె. అమర్ నాథ్స్:
* కాబూలిఖాన్ *
(ఈస్టుమన్ కలర్)
నిర్మాత, దర్శకుడు: కె. అమర్ నాథ్. సంగీతం: చిత్రగుప్త. పాటలు: మజ్రూ.
తా: అజీత్, హెలెన్, జయంత్, శామ్‌సన్, ఉల్లాస్, ముక్రి.

ప్యాలెస్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాదు
అక్టోబర్ 6 తేదీ వరకు ప్రతిరోజు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30.
ఆటల సమయంలో అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ బాలాజీ పిక్చర్సు విడుదల.

4వ సంయుక్త వారం:
సాగర్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
లక్ష్మి-వరంగల్. మోహన్-నిజామాబాద్
—వాణి విడుదల.

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్
అక్రమాధికారం

నేడు ఉదయం 11-30 కు మహత్తరమైన విడుదల
—:తారాగణం:—
ఎన్. టి. రామారావు,
కృష్ణకుమారి,
గుమ్మడి,
రాజసులోచన,
హేమలత,
సూర్యకాంతం,
మిక్కిలినేని.

గోకుల్ ప్రొడక్షన్స్ వారి
శ్రీ తిరుపతమ్మ కథ
దర్శకత్వం: బి.యస్.నారాయణ నిర్మాత: దోనేపూడి కృష్ణమూర్తి
మాటలు: బొల్లిముంత శివరామకృష్ణ • పాటలు: నారాయణరెడ్డి • దాశరథి • బొల్లిముంత • చిరంజీవి
ఛాయ: యు.కె. రాముచంద్ర • సంగీతం: పాలూరి • బి.శంకర్
ఎడిటింగ్: బి.డి.జోరీషి • కళ: కె.నాగేశ్వరరావు
REVATHI
డిస్ట్రిబ్యూటర్స్: ఆంధ్ర శ్రీకృష్ణాపిక్చర్స్ • సీడెడ్ నైజాం: పూర్ణాపిక్చర్స్ మైసూరు బృందావన్
కమల్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ శ్రీరామ వరంగల్
నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 6-00, 9-30 గం.

జంటనగరములలో నేడే మ॥ 12-15 గం. కు ప్రారంభం
3 గురు ఉత్తమ హాస్యనటులు తమ నైపుణ్యంతో మిమ్ముల తన్మయులజేయు ఉత్తమ చిత్రం
వై టి. యు. బారియా ఫిల్మ్స్ సమర్పించు:
కహీ ప్యార్ న హోజాయె
(కొంతభాగం ఈస్టుమన్ కలర్)
దర్శకత్వం: కె. ప్రవీణ్. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.
తా: షకీల్, మహమూద్, అన్వర్ హుసేన్, ఓంప్రకాష్, జానీవాకర్.

నౌరంగ్- హైద్రాబాదు
నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు:
12-15, 3-15, 6-30, 9-30.
మినర్వా- సికింద్రాబాదు
నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు:
12-45, 3-15, 6-30, 9-30.
మరియు స్టేట్- బొరంగాబాద్
—అనిల్ ఫిల్మ్స్ ద్వారా C/o శ్యామ్‌సుందర్ పిక్చర్స్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad, A. P.